http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

మంగళవారం 26 నవంబర్ 2024

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




# రాష్ట్రంలో ఎవరైనా వ్యాపారం చేసుకోవచ్చు



- రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తా..
- రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దు
- అదానీ పెట్టుబడులపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం
- అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉంది
- అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు
- స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించ కూడదని తమ ప్రభుత్వం నిర్ణయించింది

హైదరాబాద్

ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమి అదానీపై వివాదానికి, తెలంగాణ ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంబానీ, అదానీ, టాటా ఎవరికైనా తెలంగాణ రాష్ట్రంలో వ్యాపారం చేసుకునే హక్కు ఉందన్నారు. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. అదానీ ఇచ్చిన రూ.100 కోట్లు.. ముఖ్యమంత్రి, మంత్రులకు ఇచ్చినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. స్కిల్ యూనివర్సిటీకి అదానీ ప్రకటించిన.. రూ.100 కోట్లు స్వీకరించ కూడదని తమ ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్లు బదిలీ చేయవద్దని.. అదానీ సంస్థకు తెలంగాణ ప్రభుత్వం తరఫున లేఖ సైతం రాసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత కొన్ని రోజులుగా అదానీ అంశంపై తీవ్ర దుమారం రేగుతోందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అదానీ నుంచి తెలంగాణ ప్రభుత్వం.. నిధులు సేకరించినట్లు ప్రచారం జరుగుతోందన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్వహించే టెండర్లలో - మిగతా3లో



## గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేస్తాం

- కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి
- బీసీ కులగణనపై డెడికేటెడ్ కమిషన్‌ను కలిసిన కవిత
- బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగంలో చట్ట సవరణలు చేయాలి
- 20 డిమాండ్లతో 35 పేజీల నివేదికను బూసాని వెంకశ్వరరావుకు అందజేత

హైదరాబాద్

బీసీలకు సంపూర్ణ న్యాయం చేయాలన్న డిమాండ్‌పై భవిష్యత్తులో గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే రాజ్యాంగంలో చట్ట సవరణలు చేయాలని సూచించారు. హైదరాబాద్ సంక్షేమ భవన్‌లో బీసీ సంఘాలు, యునైటెడ్ పులే ఫ్రంట్, తెలంగాణ జాగృతి నాయకులతో కలిసి కులగణన డెడికేటెడ్? కమిషన్ ఛైర్మన్? బూసాని వెంకటేశ్వరరావును - మిగతా3లో



## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవిస్

- డిప్యూటీ సీఎంలుగా ఆ ఇద్దరు..
- ఏక్‌నాథ్ షిండే సీఎం కావడం వల్ల బీఎంసీ ఎన్నికల్లోనూ, ఇతర మున్సిపల్ ఎన్నికల్లోనూ లాభదాయకంగా ఉంటుంది
- మహారాష్ట్రలో ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా మళ్లీ రిపీట్ కావచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## పెరిగిన రియల్ వ్యాపారం

- స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక
- అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయి
- రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు



హైదరాబాద్

హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటుంది. గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక తెలిపింది. అక్టోబర్‌లో హైదరాబాద్ లో స్థిరాస్తి రిజిస్ట్రేషన్లు 20 శాతం పెరిగాయని, రియల్ ఎస్టేట్ మార్కెట్ కార్యకలాపాలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను కనిపించిందని ఈ సంస్థ సర్వే రిపోర్టు తెలిపింది. అక్టోబర్ నెలలో మొత్తం 5,985 రెసిడెన్షియల్ యూనిట్లు విక్రయించారు. రూ. 3,617 కోట్ల గృహాల అమ్మకాలు జరిగాయని సర్వే తెలిపింది. హైదరాబాద్ నగరంలో నివాస ప్రాపర్టీ లావాదేవీలలో ఏడాదికి 14 శాతం పెరుగుదల నమోదు అవుతున్నట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది.ఆగస్టు, సెప్టెంబరులో రియల్ ఎస్టేట్ అమ్మకాలు క్షీణించాయని, అయితే అక్టోబర్ బలమైన రికవరీ సాధించినట్లు నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. ఆగస్టులో 27 శాతం, సెప్టెంబరులో 24 శాతం రియల్ ఎస్టేట్ విక్రయాలు క్షీణించాయి. అక్టోబర్‌లో 20 శాతం స్థిరాస్తి మార్కెట్ - మిగతా3లో




## రాజ్యసభలో గందరగోళం

- అదానీ వ్యవహారంపై చర్చకు పట్టుపట్టిన విపక్షాలు..
- అదానీ అవినీతి అంశంపై చర్చించాలని ఆయన పట్టుపట్టారు
- అదానీ అవినీతి అంశం దేశాన్ని ప్రభావితం చేస్తోంది
- అదానీకి ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుగా నిలుస్తున్నారు

# బీ కేర్‌ఫుల్

- సోషల్ మీడియాలో అలాంటి పోస్టులు షేర్ చేస్తే చిప్పకూడే
- సామాజిక మాధ్యమాల్లో అభ్యంతకర పోస్టులు పెట్టేవారిపై పోలీసుల ఫోకస్
- వివాదాస్పద వ్యాఖ్యులు చేసేవారిపై నిఘా




హైదరాబాద్

ఆధునిక సమాజంలో మాటలకంటే సెల్‌ఫోన్ మీటలే ప్రమాదకరంగా మారుతున్నాయి. ఫోన్ చేతిలో ఉంది కదా అని సోషల్ మీడియాలో అవసరం లేకున్నా అనాలోచితంగా అసభ్యకర పోస్టులను, వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ ఆ రోజుకి ఆనందం పొందుతున్నప్పటికీ చివరకు కటకటాలపాలవుతున్నారు. చట్టాలు ఏం చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా పోస్టుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయంతో పాటు తప్పుడు పోస్టులు - మిగతా3లో



## మంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు

- దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది.
- 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశం
- పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం

## అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు



- ప్రజల కోసం కాదు.. మండిపడ్డ కేటీఆర్
- లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు
- వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారు

మానుకోట

ఇదే మానుకోట 14 ఏళ్ల కిందట ఇదే మానుకోట తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ అదే మానుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైందని తెలిపారు. గిరిజన, దళిత, - మిగతా3లో

# పోలీసులతో స్థానికుల ఘర్షణ

## రాళ్లు రువ్వడంతో పలువురికి గాయాలు

జమ్మూ: ప్రఖ్యాత వైష్ణోదేవి ఆలయానికి ట్రెక్ మార్గంలో ఆలయ బోర్డు ప్రతిపాదించిన రోప్‌వే ప్రాజెక్టు స్థానికుల్లో అలజడి రేపుతోంది. ఇందువల్ల ఉపాధి కోల్పోతామని ఆందోళన చెందుతున్న స్థానిక దుకాణదారులు, పోనీ సర్వీస్ ప్రొవైడర్లు, కార్మికులు జమ్మూకశ్మీర్‌లోని రియాసి జిల్లా కత్రా బేస్ బేస్ క్యాంపు వద్ద పోలీసులతో సోమవారంనాడు ఘర్షణకు దిగారు. దీంతో ఉద్రికత నెలకొంది. ఈ ఘర్షణలో పలువురు గాయపడ్డారు. తారాకోత్ మార్గ్ నుంచి సాంజి ఛత్ మధ్య రూ.250 కోట్లతో రోప్‌వే ప్రాజెక్టుకు శ్రీ మాతా వైష్ణోదేవి పుణ్యక్షేత్రం బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ రోప్‌వేతో ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు, యాత్రికులకు, ముఖ్యంగా వృద్ధులకు ప్రయోజనం చేకూరుతుందని ఆలయ బోర్డు చెబుతోంది. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల తమ జీవనోపాధి పోతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సాంప్రదాయక మార్గాన్ని బైపాస్ చేస్తూ ఈ ప్రాజెక్టు ఉండటం వల్ల తాము రోడ్లపై పడతామని అంటున్నారు. ఇందుకు నిరసనగా వందలాది మంది దుకాణదారులు, పోర్టర్లు, పోనీ సర్వీస్ ప్రొవైడర్లు బైఠాయింపు నిరసనలు జరుపుతున్నారు. 'భారత్ మాతా కీ జై' నినాదాలు హోరెత్తిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారంనాడు ఆ ప్రాంతం గుండా సీఆర్‌పీఎఫ్ వాహనం వెళ్తుండగా నిరసనకారులు అడ్డుకున్నారు. ఈ ఘర్షణలో వాహనం అద్దం పగలడంతో పోలీసులు రంగంలోకి దిగారు. పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీనిపై రియాసి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, శాంతి భద్రతల



పరిస్థితి సవాలుగా నిలవడంతో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. సమస్య పరిష్కారానికి నిరసనకారులతో అధికారులు మంతనాలు సాగిస్తున్నట్టు తెలిపారు. కాగా, ప్రతిపాదిత ప్రాజెక్టును ఉపసంహరించుకోవాలని, దాని వల్ల ప్రభావితమయ్యే కుటుంబాలకు సరైన పరిహారం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న నిరసనకారులు 72 గంటల సమ్మెకు పిలుపునిచ్చారు. అనంతరం మరో రోజు నిరసన కార్యక్రమాన్ని పొడిగించారు. కత్రాలో రోప్‌వే ప్రాజెక్టును తాము అనుమతించేది లేదని, మూడేళ్లుగా దీనికి వ్యతిరేకంగా తాము పోరాటం చేస్తున్నామని, గతంలో తమకు ఇచ్చిన హామీలను విస్మరించి ఇప్పుడు రోప్‌వే ప్రాజెక్టుతో ఆలయ బోర్డు ముందుకు వెళ్తోందని షాప్‌కీపర్స్ అసోసియేషన్ నేత ప్రభాత్ సింగ్ తెలిపారు.


# కొంది మంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారు

నేటి నుంచి ప్రారంభమైన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభంలో మీడియాతో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. విపక్షాలను టార్గెట్ చేస్తూ.. పార్లమెంట్‌లో చర్చకు అనుమతించడం లేదని ఆరోపించారు. 'ఇది 2024 సంవత్సరానికి చివరి కాలం' అని ప్రధాని అన్నారు.

**ఈ సమావేశాలు ప్రత్యేకమైనవి**

దేశం 2025ని పూర్తి ఉత్సాహంతో, ఉత్సాహంతో స్వాగతించేందుకు సిద్ధమవుతోంది. ఈ పార్లమెంటు సమావేశాలు అనేక విధాలుగా ప్రత్యేకమైనవి. ఇప్పుడు అతిపెద్ద విషయం ఏమిటంటే, మన రాజ్యాంగం 75 సంవత్సరాల ప్రయాణం, 75వ సంవత్సరంలోకి ప్రవేశించడం ప్రజాస్వామ్యానికి మంచి అవకాశమని గుర్తు చేశారు. రాజ్యాంగం 75వ వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించడానికి రేపు అందరూ రాజ్యాంగ పరిషత్‌లో కలిసి రావాలని ప్రధాని కోరారు.

గందరగోళం సృష్టిస్తున్నారని మహారాష్ట్ర, యూపీలో బంపర్ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి పార్లమెంట్ సమావేశాలను ఉద్దేశించి ప్రసంగించారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా



ఉంటుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. విపక్షాలపై విరుచుకుపడిన ప్రధాని మోదీ, కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ గూండాయిజంతో పార్లమెంట్‌ను అదుపు చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరమని ప్రధాని మోదీ అన్నారు.

16 బిల్లుల జాబితా సిద్ధం


వారు పార్లమెంటులో చర్చకు అనుమతించరు. పార్లమెంటు కార్యకలాపాలను ఆపడమే వారి సొంత లక్ష్యమని ఎద్దేవా చేశారు ప్రధాని మోదీ. కానీ దేశ ప్రజలు వారి ప్రవర్తనను పట్టించుకోరని, సమయం వచ్చినప్పుడు ప్రజలు వారిని శిక్షిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని సూచించారు. సాంప్రదాయం ప్రకారం సమావేశాల మొదటి రోజు, ప్రధాని మోదీ పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రసంగించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు, లోక్‌సభ, రాజ్యసభల 19-9 సమావేశాలు జరుగుతాయి. వక్ఫ్ (సవరణ) బిల్లుతో సహా 16 బిల్లుల జాబితాను ప్రభుత్వం సెషన్‌లో పరిశీలనకు సిద్ధం చేసింది. లోక్‌సభలో ఎనిమిది, రాజ్యసభలో రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

ప్రతిపక్షాల అభ్యంతరం

ఈ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించేందుకు ప్రయత్నిస్తుంది. గత సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టిన బ్యాంకింగ్ నిబంధనల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు ఇందులో ఉన్నాయి. కానీ వాటిని పాస్ చేయలేకపోయారు. వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభ ఆమోదం పొందిన ఇండియన్ ఎయిర్‌క్రాఫ్ట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. అనేక ముఖ్యమైన బిల్లులపై కాంగ్రెస్‌తో సహా పలు ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు గందరగోళంగా మారే ఛాన్స్ ఉంది.

## ఢిల్లీలో ఆంక్షలు సడలించేందుకు 'సుప్రీం' నిరాకరణ

### విద్యాసంస్థలు ప్రారంభించాలని అడ్వైజ్



దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఎన్‌సీఆర్ పరిధిలో కాలుష్యం కట్టడికి అమలు చేస్తున్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-4 ఆంక్షలను సడలించేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. గాలి నాణ్యత మెరుగుపడే వరకు ఆదేశాలు జారీ చేయలేమని స్పష్టం చేసింది. యాక్షన్ ప్లాన్-4 అమలుతో నిర్మాణరంగంలో కార్మికులు పనులు కోల్పోయారు. ఈ క్రమంలో వారికి ఊరట కలిగించేందుకు సెస్‌ను ఉపయోగించాలని ఎన్‌సీఆర్ పరిధిలోని రాష్ట్రాలకు సూచించింది. చాలామంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందడం లేదని.. ఆన్‌లైన్ విద్యలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున విద్యాసంస్థలను పునః ప్రారంభించే అంశాన్ని పరిశీలించాలని సుప్రీం కోర్టు కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్‌కి సూచించింది. ఢిల్లీలో వాయు నాణ్యత స్వల్పంగా మెరుగుపడింది. అయితే, చాలాప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగా నమోదవుతున్నది. కాలుష్యం నేపథ్యంలో పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 12వ తరగతి వరకు అన్ని పాఠశాలలను మూసివేశారు. ప్రత్యామ్నాయంగా ఆన్‌లైన్ తరగతులను నిర్వహించేందుకు అవకాశం కల్పించారు. ఇటీవల ఢిల్లీ ఎన్‌సీఆర్ పరిధిలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. కాలుష్యానికి పొగమంచు కూడా తోడుకావడంతో పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఈ క్రమంలో జనం శ్వాస తీసుకునేందుకు సైతం ఇబ్బందిపడ్డారు. కాలుష్యం నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవిస్..



మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఇదిలా ఉంటే మహాయుతిలో సీఎం పదవికి సంబంధించి పెద్ద ఎత్తున వార్తలు వస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం దేవేంద్ర ఫడ్నవీస్‌ను సీఎం చేసేందుకు అజిత్ పవార్ వర్గానికి చెందిన ఎన్సీపీ అంగీకరించింది. ఆదివారం జరిగిన సమావేశంలో దేవేంద్ర ఫడ్నవీస్‌ను సీఎం చేసేందుకు అజిత్ పవార్‌తో పాటు ఆయన ఎమ్మెల్యేలంతా మద్దతు పలికినట్లు సమాచారం. అయినప్పటికీ షిండే శిబిరంలోని వారి ఎమ్మెల్యేలు ఇప్పటికీ సీఎంగా ఏక్‌నాథ్ షిండే ఉండాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే లాడ్లీ బ్రాహ్మణ యోజనను సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రారంభించారు. ఇది మహాయుతికి మంచి ప్రయోజనం చేకూర్చిందని భావిస్తున్నారు.

**షిండే వర్గం సీఎం పదవిని డిమాండ్ చేస్తోంది**

ఏక్‌నాథ్ షిండే సీఎం కావడం వల్ల బీఎంసీ ఎన్నికల్లోనూ, ఇతర మున్సిపల్ ఎన్నికల్లోనూ లాభదాయకంగా ఉంటుందని షిండే క్యాంపు అభిప్రాయపడింది. అదే సమయంలో బీజేపీకి అత్యధిక సీట్లు వస్తాయని, అందుకే దేవేంద్ర ఫడ్నవీస్‌ను బీజేపీ వైపు నుంచి సీఎం చేయాలని బీజేపీ నేతలు కోరుతున్నారు. అయితే ఈరోజు మహాకూటమి పార్టీల నేతలు దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్నాథ్ షిండే, అజిత్ పవార్ ఢిల్లీకి వెళ్లి అక్కడ అమిత్ షా, జేపీ నడ్డాలను కలవనున్నారు.

**ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా**

ఈ క్రమంలో మహారాష్ట్రలో ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములా మళ్లీ రిపీట్ కావచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం. దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయం. ఫడ్నవీస్‌ను సీఎం చేయడానికి మహాయుతిలో అజిత్ గ్రూపు నుంచి ఎలాంటి అభ్యంతరం లేదు. అయితే ఈరోజు ఫడ్నవీస్, షిండే, అజిత్ పవార్ ఢిల్లీకి వెళ్లవచ్చు. ఫడ్నవీస్ సీఎం అయితే ఏకనాథ్ షిండే, అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులు కావచ్చని అంటున్నారు. అంటే ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంల పాత ఫార్ములానే అమలు చేసే అవకాశం ఉంది.

**నేడు ఢిల్లీలో సమావేశం**

ఏక్‌నాథ్ షిండేకు డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వంటి భారీ పోర్ట్‌ఫోలియో ఇవ్వవచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం. అలాగే ఆయన పార్టీ కోటాలో 10 నుంచి 12 మందికి మంత్రి పదవులు రావచ్చు. అదే సమయంలో అజిత్ పవార్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు ఆర్థిక శాఖ కూడా దక్కుతుంది. దీంతో పాటు దాదాపు 10 మంత్రి పదవులు కూడా ఆయన పార్టీ ఖాతాలోకి చేరే ఛాన్స్ ఉంది.

**మరోసారి సీఎం పదవి**

ఇది కాకుండా బీజేపీ కోటాలో దాదాపు 20-22 మంత్రి పదవులు రానున్నాయి. అయితే సీఎం షిండే లాడ్లీ బ్రాహ్మణ పథకం తీసుకొచ్చి రెండున్నరేళ్లు మంచి పని చేశారని, కాబట్టి మొదట్లో ఆయనకు మరోసారి సీఎం పదవి దక్కాలని షిండే శివసేన కోరుతోంది. ఇప్పుడు ఏకనాథ్ షిండే, అజిత్ పవార్ తమ తమ పార్టీల నాయకులుగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత బీజేపీ అగ్రనాయకత్వంతో మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నేతల సమావేశం జరగనుంది. ఆ తర్వాత సీఎం పేరును అధికారికంగా ప్రకటించనున్నారు.

## శివసేన (యూబీటీ) శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే



**ముంబై:** మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) శాసన సభా పక్ష నేతగా ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ గ్రూప్ నేతతోపాటు పార్టీ చీఫ్ విప్ పదవులను భర్తీ చేశారు. సోమవారం ముంబైలో శివసేన (యూబీటీ) శాసన సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో పార్టీ గ్రూప్ లీడర్‌గా మాజీ మంత్రి భాస్కర్ జాదవ్, పార్టీ చీఫ్ విప్‌గా సునీల్ ప్రభు ఎన్నికయ్యారు. శివసేన (యూబీటీ) శాసనసభ్యుల సమావేశం తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అంబాదాస్ దన్వే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వర్లీ నియోజకవర్గం నుంచి ఆదిత్య ఠాక్రే పోటీ చేశారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన మిలింద్ దేవరాపై 8,801 ఓట్ల తేడాతో విజయం సాధించారు. అయితే 2019 ఎన్నికల్లో 67,427 ఓట్ల మెజార్టీతో ఆదిత్య ఠాక్రే గెలిచారు. ఈ ఓట్ల మార్జిన్ ఈసారి బాగా తగ్గింది.

## ఒక టైలర్‌కు లక్షల్లో కరెంట్ బిల్లు

### కరెంట్ బిల్లు రూ.86 లక్షలు.. షాకైన టైలర్




అహ్మదాబాద్: ఒక టైలర్‌కు ఏకంగా లక్షల్లో కరెంట్ బిల్లు వచ్చింది. రూ.86 లక్షలు వచ్చిన విద్యుత్ బిల్లు చూసి అతడు షాకయ్యాడు. ఆందోళన చెందిన అతడు వెంటనే సంబంధిత అధికారులను కలిశాడు. అయితే తప్పుడు మీటర్ రీడింగ్ వల్ల ఈ పొరపాటు జరిగినట్లు వారు గ్రహించారు. గుజరాత్‌లోని వల్సాద్‌లో ఈ సంఘటన జరిగింది. చోర్ గలి ప్రాంతానికి చెందిన అన్సారీ తన బంధువుతో కలిసి టైలరింగ్ షాపు నిర్వహిస్తున్నాడు. అతడికి సాధారణంగా రూ.2,000 లోపు కరెంట్ బిల్లు వచ్చేది. కాగా, గత నెలలో విద్యుత్ వినియోగానికి గాను ఏకంగా రూ.86 లక్షల మేర పవర్ బిల్లు వచ్చింది. ఇది చూసి అన్సారీ షాక్ అయ్యాడు. ఆందోళన చెందిన అతడు స్థానిక విద్యుత్ కార్యాలయానికి వెళ్లి ఆ బిల్లు చూపించాడు. మరోవైపు విద్యుత్ శాఖ సిబ్బంది అన్సారీ షాపును సందర్శించారు. అతడి కరెంట్ మీటర్‌ను చెక్ చేశారు. మీటర్ రీడింగ్ తీసుకున్న వ్యక్తి వినియోగించిన యూనిట్లకు 10 అంకెలు కలిపినట్లు తెలుసుకున్నారు. పొరపాటు జరిగినట్లు గ్రహించారు. రూ.1,540కు సవరించిన కరెంట్ బిల్లు అన్సారీకి ఇచ్చారు. దీంతో ఈ ఆందోళన నుంచి అతడు ఊరట చెందాడు. అయితే ఈ విషయం తెలుసుకున్న స్థానికులు రూ.86 లక్షల కరెంట్ బిల్లును ఫొటో తీసుకునేందుకు పోటీ పడ్డారు.

## రాజ్యసభలో గందరగోళం



**ఢిల్లీ:** పార్లమెంట్ సమావేశాలు గందరగోళానికి దారి తీశాయి. పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారంపై రాజ్యసభలో ఎంపీ మల్లికార్జున ఖర్గే ప్రస్తావించారు. అదానీ అవినీతి అంశంపై చర్చించాలని ఆయన పట్టుపట్టారు. దీంతో రాజ్యసభలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. అదానీ అవినీతి అంశం దేశాన్ని ప్రభావితం చేస్తోందని ఖర్గే అన్నారు. అదానీకి ప్రధాని నరేంద్ర మోదీ మద్దతుగా నిలుస్తున్నారని ఖర్గే ఆరోపించారు. దీంతో అదానీపై అంశంపై విపక్షాలు సైతం చర్చకు పట్టుపట్టాయి. అనంతరం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా సభలో విపక్ష పార్టీల నేతలు నినాదాలు చేశారు. దీంతో రాజ్యసభ సమావేశాలను ఛైర్మన్ ఎల్లుండికి వాయిదా వేశారు. మరోవైపు లోక్ సభ సమావేశాలను సైతం స్పీకర్ ఎల్లుండికి వాయిదా వేశారు. కాగా, డిసెంబర్ 20వ తేదీ వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి.

**అదానీ వివాదం ఏంటి..**

భారతీయ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ అమెరికాలో రూ.21 బిలియన్లకు పైగా లంచం, మోసానికి ప్లాన్ చేసినట్లు ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా(యూఎస్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీ, మరో ఏడుగురు సీనియర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లపై ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. సోలార్ ప్లాంట్లకు సంబంధించిన కాంట్రాక్టులు పొందేందుకు భారత ప్రభుత్వ అధికారులకు రూ.21 బిలియన్లకు పైగా లంచం ఇస్తానని అదానీ వాగ్దానం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై అమెరికా కోర్టులో అభియోగాలు నమోదు అయ్యాయి. అయితే ఈ ఆరోపణలను గౌతమ్ అదానీ కొట్టిపారేశారు. దీనిపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు. కాగా ఈ వివాదం అంతర్జాతీయ స్థాయిలో సంచలనం సృష్టిస్తోంది. భారత్ పరువు పోతోందంటూ విపక్షాలు మండిపడుతున్నాయి.

## పార్లమెంట్‌కు వెళ్లాలి.. బెయిలివ్వండి..

### ఢిల్లీ కోర్టుకు ఇంజినీర్ రషీద్

ఉగ్రవాదులకు సహకరించిన కేసులో అరెస్టై జైల్లో ఉన్న ఆవామీ ఇత్తేహద్ పార్టీ అధ్యక్షుడు, జమ్మూకశ్మీర్ లోని బారాముల్లా లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ ఇంజినీర్ రషీద్ మధ్యంతర బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. ఆ మేరకు ఆయన కోర్టుకు దరఖాస్తు పెట్టుకున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయని, ఆ సమావేశాల్లో పాల్గొని నా నియోజకవర్గ ప్రజల సమస్యలపై మాట్లాడటం కోసం తనకు బెయిల్ మంజూరు చేయాలని రషీద్ తన దరఖాస్తులో కోరారు. గత పార్లమెంట్ సమావేశాలకు కూడా తనకు బెయిల్ ఇవ్వలేదని ఆయన గుర్తుచేశారు. అయితే రషీద్ ప్రస్తుతం జైల్లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (%చీ×ూ%) జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నందున కోర్టు ఆ సంస్థ వివరణ కోరింది. ఇంజినీర్ రషీద్‌కు బెయిల్ మంజూరు విషయమై అభిప్రాయాన్ని తెలియజేయాలంటూ ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టుకు చెందిన పిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి %చీ×ూ%కు నోటీసులు ఇచ్చారు. పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్న రషీద్.. బెయిల్ కోసం చేతులు జోడించి అభ్యర్థిస్తున్నానని తన దరఖాస్తులో పేర్కొన్నారు.

# రాష్ట్రంలో ఎవరైనా వ్యాపారం చేసుకోవచ్చు

-మొదటిపేజీ తరువాయి

అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని ఆయన చెప్పారు. నిబంధనల మేరకే టెండర్లు పిలిచి ప్రాజెక్టులు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగానే అదానీ నుంచి పెట్టుబడులు స్వీకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. అనవసర వివాదాల్లోకి రాష్ట్ర ప్రభుత్వాన్ని లాగ వద్దని ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

**తహతహలాడుతున్న కేటీఆర్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలుకు వెళ్లాలని తహతహలాడుతున్నారన్నారు. జైలుకెళ్తే సీఎం అవ్వొచ్చని కేటీఆర్ భావిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కేసీఆర్ కుటుంబం నుంచి ఇప్పటికే కవిత జైలుకు వెళ్లారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. జైలుకెళ్లినవాళ్లు సీఎం అయ్యేదుంటే.. ముందు కల్వకుంట్ల కవిత అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి జోస్యం చెప్పారు. కేసీఆర్ కుటుంబంలో సీఎం సీటు కోసం పోటీ ఎక్కువగా



ఉందన్నారు.

**ఢిల్లీ టూర్‌పై క్లారిటీ..**

తన తాజా ఢిల్లీ టూర్ పర్యటనపై సైతం సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కుమార్తె వివాహం కోసమే ఈ ఢిల్లీ పర్యటన అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఢిల్లీ పర్యటనతో రాజకీయాలకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన ప్రకటించారు. పార్లమెంట్ సమావేశాలపై మంగళవారం పార్టీ ఎంపీలతో చర్చిస్తామని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న మంత్రులను కలిసి.. రాష్ట్ర సమస్యలను వారికి వివరిస్తామని చెప్పారు.

**అవసరమైతే ఎన్ని సార్లు అయినా..**

అయితే తాను 28 సార్లు ఢిల్లీ వెళ్లానని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీలా పైరవీలు చేయడానికి.. బెయిల్ కోసం తాను ఢిల్లీ వెళ్లడం లేదని బీఆర్ఎస్ అగ్రనేతలను పరోక్షంగా విమర్శించారు. కానీ కేంద్రాన్ని కలిసి మనకు రావాల్సినవి రాబట్టుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం అవసరమైతే ఎన్నిసార్లు అయినా.. ఢిల్లీ వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం.. అదానీకి ఎన్నో ప్రాజెక్టులు కట్టబెట్టిందని గుర్తు చేశారు. అదానీ సంస్థపై లంచాల విమర్శల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై విధంగా స్పందించారు.

# అల్లుడు, అన్న, తమ్ముడి కోసమే రేవంత్ పనిచేస్తుండు..


-మొదటిపేజీ తరువాయి

పేద రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం నాడు నిర్వహించిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. లగచర్లలో ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారని కేటీఆర్ తెలిపారు. వారి భూములను తీసుకుంటామని చెబితే మా ఆడబిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారని అన్నారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రికి సమయం లేదని విమర్శించారు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు.. కనీసం 28 పైసలు కూడా తేలేదని ఎద్దేవా చేశారు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మీద



ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారని అన్నారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోదీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారని గుర్తుచేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుందని.. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని మండిపడ్డారు. ఫార్మా విలేజ్ ఎవరి కోసమని కేటీఆర్ ప్రశ్నించారు. తన అల్లుడి కోసం రేవంత్ రెడ్డి పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడని మండిపడ్డారు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేయడం లేదని విమర్శించారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుందని గుర్తుచేశారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? అని ప్రశ్నించారు. ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బీ కేర్‌ఫుల్




-మొదటిపేజీ తరువాయి

పెడితే ఎలాంటి కేసులు నమోదు చేయవచ్చో తెలుసుకుందాం. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే : నల్గొండ జిల్లాకు చెందినటువంటి ఓ యువతి ఏపీ ముఖ్యమంత్రి కుటుంబసభ్యులను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సదరు యువతి వాడుతున్న ఫేస్‌బుక్ అకౌంట్?కు తన సోదరుడి సెల్?ఫోన్ నంబరు లింకై ఉండటంతో ఆ రాష్ట్ర పోలీసులు ఇటీవల గ్రామానికొచ్చి అతడిని అరెస్టుచేసి తీసుకెళ్లారు. ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసి, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే ఆలోచనలో ఉన్న ఆ యువకుడి భవిష్యత్తు ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది." భవిష్యత్ అంధకారం : ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణల్లో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై పాలక, ప్రతిపక్ష పార్టీల సోషల్‌మీడియా టీమ్‌లు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. ఆ పోస్టులను చూసి స్పందిస్తున్న కొందరు తమ పార్టీ, నాయకుడిపై అభిమానం చాటుకోవాలన్న తపనతో విచక్షణ మరచి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. అనవసర విషయాల్లో తలదూర్చి ఆపద కొనితెచ్చుకుంటున్నారు.

**కేసులతో నష్టమిలా :**

చదువులు, ఉద్యోగాల నిమిత్తం విదేశాలకు వెళ్లేవారు పోలీసుల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రాన్ని (ఎన్‌వోసీ) తీసుకోవాలి. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసినప్పుడు హిస్టరీ ప్రొఫైల్ తీస్తారు. ఏవైనా కేసులుంటే ఎన్‌వోసీ ఇవ్వరు.

ఒక్కసారి కేసు నమోదైందంటే వారిపై పోలీసుల నిఘా ఉంటుంది. దీనివల్ల పిల్లల తల్లిదండ్రులకూ ఇబ్బందే. కేసులు నమోదైతే వారు దొరకనిపక్షంలో కన్నవారిని స్టేషన్‌కు తీసుకొస్తారు.

సోషల్? మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా, అసత్య ప్రచారాలు చేసినా లైకులు కొట్టినా అంతే సంగతులు. పోలీసు యంత్రాంగం చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది.

సోషల్ మీడియాలో ఇలా చేయడం నేరం : ఉద్దేశపూర్వకంగానో లేదా దురుద్దేశంతో సోషల్? మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడకూడదు. ఇలాంటి సమాచారాన్ని ప్రజలకు షేర్ చేయవద్దు. జనం మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు చేయకూడదు. క్షణికానందం కోసం రాజకీయ నాయకులు, ప్రత్యర్థులు, విరోధులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే జీవితం అంధకారమవుతుంది.

**చట్టాలు, శిక్షలు :** భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్), ఐటీ చట్టం, సైబర్ క్రైమ్స్? యాక్ట్? ప్రకారం ఫేక్, మార్ఫింగ్ చిత్రాలు, వీడియోలు వ్యాప్తి చేసి, అవతలి వ్యక్తుల వ్యక్తిత్వ హననానికి పాల్పడినట్లయితే

67 ఆఫ్ ఐటీ చట్టం కింద కేసు
నేరం రుజువైనట్లయితే మూడేళ్ల జైలుశిక్ష
జరిమానా రూ.5 లక్షలు
అసభ్యకర పోస్టులు పెట్టినట్లయితే
67 ఏ ఆఫ్ ఐటీ చట్టం కింద కేసు
5 ఏళ్ల పాటు జైలు శిక్ష
రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశం
ప్రముఖ వ్యక్తుల పేర్లతో (ఇంపర్సన్)
66డీ ఆఫ్ ఐటీ చట్టం కింద కేసు
3 ఏళ్లు జైలు శిక్ష
లక్ష రూపాయల జరిమానా
తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి
బీఎన్ఎస్(భారత న్యాయ సంహిత) చట్టంలోని 336(4) సెక్షన్ కింద కేసు నమోదు చేస్తారు.
సమాజంలో సంఘాలు, సమూహాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టినట్లయితే
భారత న్యాయ సంహిత చట్టంలోని 356(2) సెక్షన్‌తోపాటు పరువునష్టం కింద కేసులు నమోదు చేసే అవకాశం
జుగుప్సాకరంగా ఉన్న ఫొటోలు, వీడియోలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తే
ఎలక్ట్రానిక్స్ ఎవిడెన్స్‌గా పరిగణించి భారత న్యాయ సంహిత చట్టంలోని 353(2) సెక్షన్ కింద కేసు.

పోలీసులు ఏం చెబుతున్నారంటే? : చేతిలో సెల్?ఫోన్? ఉంది కదా అని ఏవి పడితే అవి వైరల్ చేయకూడదు. అవమానకర, అసభ్యకర సమాచార మార్పిడికి అడ్మిన్లే బాధ్యులు. ఈ విషయాల్లో పిల్లలు భాగస్వాములు కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. పదే పదే తప్పుడు సోషల్? మీడియా పోస్టులు పెడితే రౌడీషీట్, సస్పెక్ట్ షీట్, సైబర్ బుల్లీస్ షీట్?ను తెరుస్తారు. ఇవి ఒకసారి ఎవరిపైనైనా నమోదైతే ఉపసంహరించడం అంత సులువు కాదు.

## అదానీ 100 కోట్ల విరాళాన్ని తిరస్కరించిన సీఎం రేవంత్..

### వాటి సంగతేంటని నిలదీసిన హరీశ్‌రావు



యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ ప్రకటించిన 100 కోట్ల విరాళాన్ని తిరస్కరిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్‌రావు స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి ఇచ్చిన 100 కోట్లు నిధులు వెనక్కి తీసుకున్నారు సరే.. అదానీ అవినీతిపై రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని నినదిస్తున్న సమయంలో దావోస్‌లో మీరు అదానీతో చేసుకున్న 12,400 కోట్ల ఒప్పందాల సంగతేంటని ప్రశ్నించారు. అదానీకి రాష్ట్రంలోని డిస్కంలను అప్పగించి వాటిని ప్రైవేటీకరించేందుకు మీరు చేస్తున్న కుట్రల మాటేమిటి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. 20 వేల మెగావాట్ల థర్మల్ ప్లాంట్ పెడుతామనే ప్రతిపాదనతో వస్తే, మర్యాదపూర్వకంగా కలిసి చాయ్ తాగించి పంపించేశామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలు పాటించిందని తెలిపారు. రాహుల్ గాంధీ అవినీతి పరుడు అన్న వ్యక్తికే గల్లీ కాంగ్రెస్ రెడ్ కార్పెట్ పరిచిందని విమర్శించారు. ఢిల్లీలో రాహుల్ వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఆదానీతో రేవంత్ రెడ్డి దోస్తీ చేసి ఒప్పందాలు చేసుకున్నాడని హరీశ్‌రావు అన్నారు. ఇప్పుడు అదానీతో అవినీతి బయటికిరాగానే మాట మార్చేశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదానీతో చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేస్తాం

-మొదటిపేజీ తరువాయి



ఆమె కలిశారు. 20 డిమాండ్లు, 35 పేజీల నివేదిక : ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గట్టు రామచంద్రరావు, వి.ప్రకాష్, బీసీ సంఘాల నేతలు, జాగృతి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బీసీ సంఘాల నాయకులు, శ్రేణులు తరలివచ్చారు. బీసీ సంఘాలు, జాగృతి, యునైటెడ్ ఫులే ఫ్రంట్ ఆధ్వర్యంలో సమగ్ర అధ్యయం చేసి రూపొందించిన 20 డిమాండ్లతో కూడిన 35 పేజీల నివేదికను కమిషన్‌కు సమర్పించారు. కామారెడ్డి డిక్లరేషన్? అమలు : కవిత మీడియాతో మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ సంబంధించి ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక బీసీ సంఘాలు, మేధావులు ఇచ్చిన సూచనలు అమలుకు నోచుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 11 మాసాలు కాలయాపన చేసిందని ఆక్షేపించారు. ఈ డెడికేటెడ్ కమిషన్? స్వతంత్రంగా పనిచేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేక కార్యాలయం, మానవ వనరులు, సామగ్రి ఇవ్వకుంటే ఆ కమిటీ ఎలా పనిచేస్తుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కుల గణనపై నెల రోజుల్లో నివేదిక అంటే ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. ఫ్రిజ్?లు, కూలర్లు ఎందుకు? : దయచేసి కమిషన్ పూర్తి స్వతంత్రంగా పనిచేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని సూచించారు. కులగణనకు చట్టబద్ధత కల్పించాలని, రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కుల గణన కోసం ఇళ్లకు వెళుతున్న సర్వే సిబ్బంది కుటుంబాలను ఫ్రిడ్జ్?, కూలర్ ఉందా? అని అడగాడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. హైదరాబాద్‌లో ఇప్పటికీ 70 శాతం స్టిక్కర్లు వేయని ఇళ్లు ఉన్నాయని ప్రస్తావించారు. 90 శాతం సర్వే పూర్తైందన్న ప్రభుత్వం ఆ డేటా కంప్యూటరీకరణ చేసిందా? అని కవిత ప్రశ్నించారు.

## పెరిగిన రియల్ వ్యాపారం

-మొదటిపేజీ తరువాయి

పుంజుకున్నట్లు సర్వేలో స్పష్టమైంది.అక్టోబర్ నెలలో రంగారెడ్డి 43 శాతం, మేడ్చల్–మల్కాజిగిరి 41 శాతం, హైదరాబాద్ 16 శాతం ఆస్తి రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ సంస్థ తెలిపింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఇండ్ల విక్రయాలు బలంగా ఉన్నాయి. 59 శాతం గృహాలు రూ. 50 లక్షల కంటే తక్కువ ధరకు విక్రయించారు. అలాగే ప్రీమియం ఇళ్ల కొనుగోలుపై వినియోగదారుల ఆసక్తి పెరుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే రూ. 1 కోటి కంటే ఎక్కువ ధర ఉన్న ఆస్తుల విక్రయాలు గత ఏడాదితో పోలిస్తే 36 శాతం పెరిగాయి. దీంతో పాటు పెద్ద ఇళ్లకు అంటే 2 వేల చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణం ఇండ్లకు డిమాండ్ పెరిగిందని ఈ సంస్థ తెలిపింది. వీటి రిజిస్ట్రేషన్లలో 12 శాతం పెరిగిందని పేర్కొంది. ఇది గత సంవత్సరంలో 11 శాతంగా ఉందని వెల్లడించింది. హైదరాబాద్‌లో రెసిడెన్సియల్ ప్రాపర్టీల సగటు ధర కూడా అక్టోబర్‌లో 7 శాతం పెరిగింది. సంగారెడ్డిలో 13 శాతం పెరుగుదలలో నమోదైంది. ఆగస్టు నెలలో హైదరాబాద్ లో 6439 ఇళ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. వీటి విలువ రూ.4043 కోట్లు. గతేడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్లు 17 శాతం పెరిగాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలల్లో 54,483 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని నైట్ ఫ్రాంక్ నివేదిక పేర్కొంది. తాజా లెక్కలతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు తగ్గలేదని అర్థమవుతోంది.గడచిన ఆరు నెలల్లో దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ నగర స్థిరాస్తి మార్కెట్ బలమైన వృద్ధిని కనబరిచిందని ప్రముఖ స్థిరాస్తి కన్సల్టెన్సీ అన్ రాక్ ప్రకటించింది. 2023 – 2024 ప్రథమార్ధంతో పోల్చితే 2024 – 25 మొదటి ఆరు నెలల్లో ఇళ్ల ధరలు 37 శాతం పెరిగాయని అన్ రాక్ విశ్లేషించింది.

# ఆ గ్రామంలో భయం... భయం

**వరంగల్ :** కొన్ని ఘటనలు చూస్తే భయపడతాం.. మరికొన్నింటిని చూస్తే జాగ్రత్తపడతాం.. ఇంకొన్నింటితో ఉద్వేగానికి లోనవుతుంటాం. కానీ ఈ ఘటన చూస్తే ఊరే ఉలిక్కిపడింది. ఏం కీడు జరగనుందోనని గ్రామస్థులు భయపడుతున్నారు. అసలు అది మానవ తప్పిదమా.. ప్రకృతి పంపిన సంకేతామా.. అని జనాలు ఆలోచిస్తున్నారు. అసలు ఆ ఘటన దేనికి సంకేతమని బుర్రలు బద్దలుకొట్టుకుంటున్నారు. ఇంతలా ఏం జరిగిందీ అంటే.. ఏకంగా దేవుడికి మంటలంటుకున్నాయి. విగ్రహం మొత్తాన్ని అగ్ని దేవుడు ఆవహించాడు. ఉగ్రరూపంతో అగ్ని జ్వాలలు ఎగిసిపడుతుండటం చూసి జనాలు హతాశులయ్యారు. భయంతో వణికిపోయారు. ఈ అపశ్రుతి.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంబటిపల్లిలోని శ్రీ అమరేశ్వరాలయంలో జరిగింది.తెలంగాణలోని జైశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లి గ్రామంలో ఓ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామంలో హనుమాన్ విగ్రహాన్ని దగ్ధం చేయడంతో గ్రామం మొత్తంగ్భ్రాంతికి గురైంది. ఆలయంలోని గర్భగుడిలో విగ్రహాన్ని దహనం చేసిన ఘటన మిస్టరీగా మిగిలిపోయింది. మంటలు ఎలా చెలరేగాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అదే సమయంలో, అగ్నిప్రమాద ఘటనను కొందరు అవాంఛనీయంగా భావిస్తున్నారు. హనుమాన్ విగ్రహాన్ని దగ్ధం చేయడంతో గ్రామస్తులంతా ఆందోళన చెందుతున్నారు. హనుమంతుడు మమ్మల్ని రక్షించేవాడని ప్రజలు చెబుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఆయన విగ్రహాన్ని దహనం చేయడం గ్రామానికి అశుభమని ప్రజలు భయపడుతున్నారు.ఘటన మహదేవ్‌పూర్ మండలం అంబటిపల్లిలో చోటుచేసుకుంది. మంటలు చెలరేగడంతో హనుమంతుని విగ్రహం దగ్ధమైంది. మంటలు మొత్తం విగ్రహానికి వ్యాపించాయి. సమాచారం ప్రకారం.. గ్రామంలోని అమరేశ్వర ఆలయ సముదాయంలో హనుమంతుని విగ్రహం ఉంది. ఏమైందో తెలియదని, 3 రోజుల క్రితం హనుమంతుడి విగ్రహానికి మంటలు అంటుకున్నాయని ప్రజలు తెలిపారు. హనుమాన్ విగ్రహం మొత్తం మంటల్లో చిక్కుకుంది.హనుమాన్ విగ్రహం మంటల్లో కాలిపోవడం చూసిన స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ విజయం సాధించలేకపోయారు. క్రమంగా విగ్రహం మొత్తం మంటల్లో చిక్కుకుని గర్భగుడి అంతా పొగతో నిండిపోయింది. ఈ అగ్నిప్రమాదం ఎలా జరిగిందో ఎవరికీ తెలియదని ప్రజలు అన్నారు. అగ్ని ప్రమాదం తర్వాత అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు గుడి గర్భగుడిలో మంటలు ఎలా చెలరేగాయి అని జనాల్లో ఇవే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విగ్రహంపై మంటలు ఎలా వ్యాపించాయి? ఎవరికీ ఏమీ అర్థం కావడం లేదు. అదే సమయంలో ఏదో దైవశక్తి వల్లే ఇలా జరిగిందని అంటున్నారు. ఇలా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అయితే అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. మంటల్లో గర్భగుడి మొత్తం దగ్ధమైంది. అక్కడ ఉన్న వస్తువులు, పూజ సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దేవుడి బట్టలు కాలిపోయాయి. ఇది ప్రమాదమా? లేక ఎవరైనా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారా అనేది స్పష్టం కాలేదు. ఎవరైనా కావాలనే నిప్పంటించారా? లేక దీపాల వల్ల మంటలు వ్యాపించాయా? ఇది తేలలేదు.ఒక్క హనుమంతుడి విగ్రహం మంటల్లో చిక్కుకుపోయిందని గ్రామస్తులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అంజన్న విగ్రహం దగ్ధం చేయడం గ్రామానికి అశుభసూచకమని ఆందోళన వ్యక్తం చేశారుఎవరైనా దుండగులు ఆలయంలోకి ప్రవేశించి.. ఈ ఘటనకు పాల్పడ్డారా.. లేదా అనుకోకుండా ఈ ప్రమాదం జరిగిందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హనుమంతుడి విగ్రహం దగ్గర నిత్యం గరుడ దీపం వెలుగుతూనే ఉంటుంది. అయితే.. నూనె ఏమైనా కారటం వల్ల మంట చెలరేగటమో.. లేదా అగర్‌బత్తీల లాంటి వాటి నుంచి నిప్పురవ్వలు పడటమో.. గాలికి ఏదైనా కొట్టుకొచ్చి అంటుకోవటమో జరిగి ఉంటుందని.. ఆ మంట కాస్త విగ్రహానికి అంటుకుని ఉంటుందన్న చర్చ కూడా జరుగుతోంది. అయితే.. ఎలాగూ హనుమంతుడికి నిత్యం చందనాభిషేకం ఎలాగూ చేస్తుంటారు కాబట్టి.. చందనం, నూనె మిశ్రమాన్నే విగ్రహానికి పట్టిస్తుండటం వల్ల మంటలు అంటుకోగానే ఒక్కసారిగా అగ్ని కీలలు ఎగిసిపడి పూర్తిగా వ్యాపించి ఉంటాయన్న రకరకాల చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే.. ఇప్పటికే ఈ ఘటనపై పోలీసులకు గ్రామస్థులు ఫిర్యాదు చేయటంతో.. కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.ఇదిలా ఉంటే.. మహిమ గల ఆలయంలో హనుమంతుడి విగ్రహం మొత్తానికి మంటలు అంటుకోవటం తీవ్ర అపశ్రుతిగా గ్రామస్థులు భావిస్తున్నారు.. కాగా, ఈ ఘటనపై గ్రామస్తులు, ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.హనుమాన్ విగ్రహాన్ని మంటల్లో దహనం చేయడం ఊరికి అశుభమని కాదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనల వల్ల గ్రామ ప్రజలు నష్టపోయే అవకాశం ఉంది. అగ్ని ప్రమాదంపై గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు.

## సంపాదకీయం

# కార్మికుల కల సాకారమైన వేళ

కార్మికవర్గం చేయిచేయి కలిపింది. శ్రేయోభిలాషుల మమకారం తోడైంది. ఇంకేముంది పదేండ్ల నిరీక్షణ ఫలించింది. శ్రామికుల కల సాకరమైంది. ఆదిలాబాద్ జిల్లాలో సీఐటీయూ భవన నిర్మాణం పూర్తయింది. ఈనెల 28న సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందాకారత్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ఆ రోజున కార్మికులు కదం తొక్కేందుకు సిద్ధమవుతున్నారు. ఎదులాపురం ఇక ఎరుపెక్కనుంది. తమ హక్కుల సాధనతో పాటు కార్మిక, కర్షక, సామాజిక ఐక్య పోరాటాలను ముమ్మరం చేయడానికి భవనం వేదిక కానుంది. పాలకుల విధానాలపై పోరాడే ఎవరికైనా ఇది నిలయంగా ఉంటుంది. సరిగ్గా పదేండ్ల కిందట 2014 సెప్టెంబర్ 22న ఈ భవనానికి శంకుస్థాపన జరిగింది. ఆ ఏడాదిలోనే భవనం పూర్తి చేయడానికి ప్రయత్నించినప్పటికీ సఫలం కాలేదు. నాటి పరిస్థితుల్లో ఒక ఫ్లోర్ పూర్తిచేసుకుని రెండు ఆఫీస్ రూములు నిర్మించి కార్యాలయాన్ని పనిలోకి తీసుకురాగలిగాం. జిల్లాల విభజనతో ఉమ్మడిగా ఉన్న ఉద్యమం నాలుగు జిల్లాలుగా విడిపోవడం.. తదనంతరం జరిగిన వివిధ పరిణామాల నేపథ్యంలో భవన నిర్మాణం అనుకున్న విధంగా పూర్తి కాలేకపోయింది. అయినప్ప టికీ ఈ భవనం ఆర్టీసీ కార్మికుల యాభైరోజుల సమ్మెకు వేదికైంది. పోరుబాట పట్టిన కుండిషేకుగూడ ఆదివాసులను అక్కున చేర్చుకుంది. సీసీఐ సాధన పోరాట కమిటీ ఇక్కడే రూపుదాల్చింది. కార్మిక, కర్షక పోరాటాలకు కేంద్ర బిందువైంది. ఈ మధ్యకాలంలో జిల్లా పర్యటనకు వచ్చిన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, సీఐటీయూ ఆల్ ఇండియా కోశాధికారి కామ్రేడ్ ఎం.సాయిబాబు ప్రోత్స హించిన తీరు మాలో స్థైర్యాన్ని నింపింది. మరోమారు బిల్డింగ్ నిర్మాణం వైపు దృష్టి సారించేందుకు ఊతమిచ్చింది. పార్టీ జిల్లా ఇన్‌చార్జి కామ్రేడ్ బండారు రవికుమార్ ప్రతినిధ్యం వహిస్తూ, అందిస్తున్న సలహాలు, సూచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ రోజువారిగా ఆన్‌లైన్ సమావేశం నిర్వహించి ప్రోత్సాహం అందించడం పనిచేయడానికి దోహదం చేశాయి. యావత్తు జిల్లా ఆఫీస్‌బేరర్స్ అందరూ బిల్డింగ్ నిర్మాణం తమ భుజ స్కందాలమీద వేసుకొని పూర్తి చేయడానికి సంకల్పించారు. సహజంగానే పోరాటాల్లో అందరికీ ఆదర్శంగా నిలిచే అంగన్వాడీ యూనియన్ బిల్డింగ్ నిధుల సేకరణలో కూడా అదే స్ఫూర్తిని కన బరిచింది. తదుపరి ఆశా యూనియన్ అండగా నిలిచింది. మహిళలకు అవకాశాలిస్తూ..ప్రోత్సాహం అందిస్తే పట్టు దలతో ఎంతటి కఠిన ఫలితాలైనా అవలీలగా సాధిస్తారనడానికి ఈ రెండు రంగాల్లోని మహిళా కామ్రేడ్స్ ఉదాహరణగా నిలిచారు. గ్రామపంచాయతీ, రిమ్స్ తదితర సంఘాలు అన్ని తమ శక్తికి తగ్గట్టు ఆర్థిక సహకారమందించాయి. కార్మికవర్గాన్ని అక్కున చేర్చుకున్న దాతల సహకారం తోడై భవన నిర్మాణం పూర్తి చేసుకోగలిగాం. చివరి శ్వాసవరకు ఎర్రజెండానే ఆయువుపట్టుగా జీవించి అమరుడైన కామ్రేడ్ బాశెట్టి మాధవ రావు పేరు ఈ భవనానికి పెట్టాలని నిర్ణయించాం. ఈ భవనాన్ని పోరాటాలకు నిలయంగానే కాకుండా ఒక విజ్ఞాన కేంద్రంగా నడపాలని సీఐటీయూ భావించింది. బాశెట్టి మాధవరావు 1978లో ఆదిలా బాద్‌లో కార్మిక సంఘాన్ని స్థాపించారు. కట్టెలు మోసేవారి నుండి మొదలుకొని సినిమా కార్మికులు, హమాలీ, రిక్షా తదితర సంఘాల్ని నిర్మించారు. అగ్రకులంలో పుట్టినా అణగారిన ప్రజల హక్కుల కోసం ఉద్యమించారు. నిరాడంబర జీవితానికి మారుపేరుగా నిలిచి మరణించే వరకు సైకిల్‌పైనే తన ప్రయా ణం సాగించారు. వ్యాపార కుటుంబం నుండి వచ్చినా ఆయన అటువైపు వెళ్లకుండా పేదల అభ్యు న్నతి కోసం అహర్నిశలు శ్రమించారు. దోపిడీలేని సమసమాజ స్థాపనే తన లక్ష్యంగా మరణించే వరకు ఎర్ర జెండాను వదల్లేదు. సమాజాన్ని రాజకీయ చైతన్యం చేయాలనే సంకల్పంతో ప్రజాశక్తితో పాటు ఇతర పత్రికలు, మ్యాగ్జిన్‌లను అభ్యుదయ వాదులు, పాఠకులు, ప్రజలకు చేరవేశారు. ఈ వృత్తినే తన ఇంటి పేరుగా మార్చుకొని 'పేపర్ మాధవరావు'గా పేరు గడించారు. అందుకే అయన విజ్ఞాన ప్రధాత కాబట్టే ఈ కార్యాలయానికి కామ్రేడ్ బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రం అని నామకరణం చేశాం. ఆయన ఆశ యాలకు అనుగుణంగా భవిష్యత్తులో ఈ కార్యాలయం పనిచేయనుంది. ఆయన ఉద్యమ సహచరుడు ఏడు పదుల వయసులోనూ నవయువకుడిలా ఉద్యమ రణం సాగిస్తున్న కామ్రేడ్ బండి దత్తాత్రి కార్యా లయ నిర్మాణ పనులు దగ్గరుండి పూర్తిచేయించారు. మరో ఉద్యమ సహచరుడు కామ్రేడ్ లంక రాఘ వులు తనవంతు సహకారమందించారు. ఈ కార్యాలయం ప్రారంభానికి విచ్చేస్తున్న మాజీ ఎంపీ మిడి యం బాబురావు, సాయిబాబు, మాజీ ఎమ్మెల్సీ చెరుపెల్లి సీతారాములు, పాలడుగు భాస్కర్, బండారు రవికుమార్‌లకు కామ్రేడ్ మాధవరావుతో ప్రత్యక్ష ఉద్యమ అనుబంధం ఉంది. ఉద్యమాలే ఊపిరిగా.. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా జీవిస్తున్న ఇలాంటి నాయకులు కార్యాలయం ప్రారంభోత్స వానికి రావడం జిల్లాలో భవిష్యత్తు ఉద్యమాలకు మరింత ఊతమిస్తుంది. కొండలను సైతం పిండి చేయగల సామర్థ్యం కలిగిన శ్రామికులు తలుచుకుంటే కానిది ఏముం టుంది..? ఖర్చుతో కూడుకున్న పని మనతో సాధ్యం అవుతుందా? అని ఆలోచిస్తున్న సందర్భంలో కార్మికవర్గం తామున్నామంటూ భరోసా కల్పించింది. బిల్డింగ్ నిర్మాణం ప్రారంభించాలని నిర్ణయించి నప్పుడు సీఐటీయూ దగ్గర రోజువారి కార్యకలాపాలకు సైతం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి. కానీ, కార్మికుల మీద ఉన్న ప్రగాఢ విశ్వాసమే నాయకత్వాన్ని ముందుకు నడిపించింది. కార్మికులు చేస్తున్న రంగాల్లో నెలల తరబడి వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న దుస్థితి. ఇలాంటి సమయంలో కూడా భవన నిర్మాణం తమదిగా భావించి విరివిగా విరాళాలు అందించారు. వారి దగ్గర లేకుంటే ఇతరుల దగ్గర అప్పు తీసుకుని మరీ బిల్డింగ్‌కు తమ వంతు చేయూతనందించారు. అందరి కృషితో ఐక్య పోరాటాలకు కేంద్రబిందువైన సీఐటీయూ కార్యాలయ నిర్మాణం పూర్తయింది. కార్మికుల కల సాకారమైంది. ఇక భవిష్యత్తు ఉద్యమాలకు వేదికగా మారనుంది. భవవ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు, విప్లవ జేజేలు.

# చేనేతకు చేయూత అవసరం



భారత స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సమపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ఒకరోజు ఉండాలన్న ఉద్దేశ్యంతో జాతీయ చేనేత దినోత్సవంను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన యర్రమాద వెంకన్న నేత చేనేత దినోత్సవానికి సరైన తేదీ కోసం అధ్యయనం చేశారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటిసారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తాలోని టౌన్‌హాల్‌లో 1905 ఆగస్టు 7న భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతో పాటూ దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. భారతీయ చేనేతకు వేల సంవత్సరాల చరిత్ర ఉంది, ప్రపంచంలో అతి కొద్ది దేశాలకు మాత్రమే ఈ ఘనత ఉంది. పురాతన కాలంనుంచి భారతీయ చేనేత వస్త్రాలు ప్రపంచమంతా ఎగుమతులు చేయబడేవి. భారతదేశంలో అతి ప్రాచీన పరిశ్రమ ఇది. ఒకప్పుడు దేశానికి పేరు, డబ్బు తెచ్చిన, వందల ఏళ్ల క్రితం నుంచీ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించిన ఘనత ఈ పరిశ్రమకు ఉంది. శాతవాహనుల కాలంలో ఇక్కడి వస్త్రాలు యూరప్‌కి ఎగుమతి అయిన ఆధారా లున్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం –హంస' డిజైన్లతో ఉన్న భారతీయ వస్త్రాలు ఈజిప్టు కైరో నగరంలో లభ్యమయాయి. కాలక్రమేణా బ్రిటిష్ పాలనలో, ఆ తరువాత పారిశ్రామికీకరణలో ఈ రంగం భారీగా దెబ్బతిన్నది. అగ్గిపెట్టెలో పట్టే మస్లిన్ చీరలను నేసిన ఘనచరిత్ర ఉన్న దేశం మనది. తరతరాలుగా చేనేత కుటుంబాలలో వారసత్వ కళగా ఇది కొనసాగుతోంది. కొన్ని కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం మనకు కనిపిస్తుంది. ప్రముఖ చేనేత కేంద్రాలలోని గ్రామాలలో, మొత్తంగా నేతపనిలో నిమగ్నమై ఉంటారు. ఉపాధి విషయంలో వ్యవసాయం తరువాత చేనేతది రెండవ స్థానం, కుటీర పరిశ్రమల కింద కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్నది చేనేత పరిశ్రమ. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తోంది, వీరు మగ్గాల మీద నేసిన వస్త్రాలు, దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20% పైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలలో 90% పైగా భారత దేశంలో నేయబడతాయి. భారత దేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలు ఉన్నాయని అంచనా. నూలు, కాటన్, సిల్క్, పట్టు, ఇతర సహజంగా ఉపలబ్ధమయ్యే నార, పీచులతో అద్భుతమైన వస్త్రాలు తయారు చేస్తారు చేనేత కళాకారులు. 2008 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా జరుపుతుంది. 2008, ఆగస్టు 7న హైదరాబాదు లోని రవీంద్రభారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హాజరైనారు. 2012, ఏప్రిల్ 6న రవీంద్ర భారతిలో వెంకన్న సారధ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, ఆవశ్యకతను వివరిస్తూ స్వదేశీయం సంగీత నృత్య రూపకం ప్రదర్శించారు. 2012, ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించారు. 2014లో అదే రాజ్ ఘాట్ లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికం చేస్తామని మాటిచ్చారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర ప్రాంత ప్రభుత్వాల అంగీకారంతో 2015, జూలై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. 2015,ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చెన్నైలో అధికారికంగా ప్రారంభించారు. చేనేత పరిశ్రమ నేడు కుంటుపడింది. అనేక లోటుపాట్ల కారణంగా చేనేత కుటుంబాలకి గిట్టుబాటు ధర లభించడం లేదు. ముడి సరుకు అందుబాటులో లేకపోవడం %–% దారం, నూలు, చెట్ల పూల రంగులుబీ కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్ళాల్సిరావడంబీ ముడి సరుకు ధరలు పెరుగుదల– కాటన్/నూలు, సిల్క్, జనప ధరలు పెరగడంబీ ఎరువులు పురుగు మందులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు లేకపోవడంబీ ఎన్నో ప్రాంతాల్లో పరిశ్రమ కనీసావ సరాలైన స్థలం, నీళ్ళు, విద్యుత్తు కూడా అందుబాటులో ఉండవు. రంగులు డిజైన్లు క్షణక్షణం మారుతుంటాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్ళు –రిస్క్' లేకుండా వ్యాపారం చేయాలను కోవడం కారణం. మార్కెట్ల వ్యవస్థ సదుపాయాలు లేకపోవడం. చేనేత పరిశ్రమ ఉత్పత్తులకు –పేటెంట్' లేకపోవడం వల్ల రక్షణ లేదు, అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్ళు చేస్తున్నారు. చేనేత సహకార సంస్థలు రాజకీయ జోక్యం వల్ల, అవినీతి వల్ల నష్టాల పాలయాయి. కేంద్ర రాష్ట్ర బడ్జెట్లలలో సరైన నిధుల కేటాయింపులు లేకపోవడం, చేనేత డిజైన్లు నకలు/ కాపీ చేసి, పవర్లూమ్లులు అవే చేనేత అని చెప్పుకుని చెలామణి అయిపోతున్నాయి. తెలంగాణలో చేనేత రంగంలోని 40 వేల కుటుంబాలకు సంక్షేమ కార్యక్రమాలు అమల వుతున్నాయి. పోచంపల్లి, ఆలేరు, కనుకుల, శాయంపేట, కమలా పూర్, ఆర్మూర్, వెల్టూర్, వేములవాడలో బ్లాక్ లెవల్ క్లస్టర్లు ఏర్పాటు అయ్యాయి. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధికి రూ.15 కోట్లు కేటాయించారు. లాక్ డౌన్ మరింత ప్రమాదంలోకి తోసింది. చేనేత, మరనేత రంగాలు ఇప్పుడు ఇదే ఇబ్బందుల్లో ఉన్నాయి. లాక్ డౌన్ వల్ల బట్టల వ్యాపారం పూర్తిగా ఆగిపోయింది. దీని ప్రభావం నేత కార్మికులపై తీవ్రంగా ఉంది.ప్రస్తుతం నేత కార్మికులుగా... ఒకరు చేతితో మగ్గంపై నేతనేసే వారు, చేనేత కార్మికులు. రెండోవారు, కరెంటు మెషీన్ల మీద నేతనేసేవారు మరనేత కార్మికులు. లాక్ డౌన్ ఇప్పుడు ఇద్దర్నీ ఇబ్బంది పెడుతోంది. ప్రభుత్వాలు చేనేత రంగానికి తగు ప్రోత్సాహం అందించడంతో పాటు, ప్రతి భారతీయుడు, తాము కొనే వస్త్రాలలో, దుప్పట్లు, తువాళ్ళు, కర్టెన్లు మొదలైన నిత్యం వాడే వస్తువుల్లో, కనీసం 15–20 చేనేత తయారీలు వాడగలిగితే, మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం మన గలుగుతుంది. చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించ గలుగుతాయి. రెండున్నర దశాబ్దాలు చట్టసభలలో సభ్యులుగా ఉండి, చేనేతనే తన ధ్యాసగా శ్వాసగా జీవించి, చేనేత కార్మికుల స్థితి గతుల మెరుగుదలకు ఎన్నో పోరాటాలు చేసిన చేనేత పితామహుడు ప్రగడ కోటయ్య వర్ధంతి సందర్భంగా చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేసు కోవాలి.

# ప్రతి పౌరునికి సమన్యాయం జరగాలి



నవంబర్ 26 ప్రత్యేకతను సంతరించుకుంది. దీనిని జాతీయ "న్యాయ దినోత్సవం"గా జరుపు కుంటున్నారు. భారత రాజ్యాంగ ఆమోదిత దినంగా జరుపుకునే ఈ దినాన్ని రాజ్యాంగ దినోత్సవమని, సంవిధాన్ దివస్ అని కూడా పిలుస్తారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యాంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది.రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలు గుల్లో సర్వసత్తాక సౌర్వభౌమా ధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజా స్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేకదేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసు కోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు.రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభిం చాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్. అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు.2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాత ప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్క రించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళు లు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడినా... రాజ్యాంగ దినోత్సవం నిర్వహించ లేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ రాజ్యాంగం ఏర్పడిన 66ఏళ్ల తర్వాత తొలిసారిగా రాజ్యాంగ ఆమోదిత దినోత్సవాన్ని నవంబర్ 26, 2015న జరుపుకుంది. ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవం జరుపు కోవాలని భారత ప్రభుత్వం 2015 నవంబర్ 19న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. అలా 26న రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు కనుకనే ఏటా ఈ రోజును రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నాం. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. చట్టము ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనము ద్వారా బారతీయ న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతము చేయడం జరిగింది. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగా హనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికీ రక్షణ న్యాయవవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయ దినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు.ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా, రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హోదా ఉంటుంది. అయితే కోర్టులలో కేసుల నమోదు రేటు రాను రాను పెరుగుతున్నది. న్యాయమూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారము సత్వరము జరుగక, చాలా కాల వ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది. అందుకే న్యాయము అందడంలో జాప్యము కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నా రనేది వాస్తవం.

# ఏసీబీ వలలో ఇరిగేషన్ ఏఈ

నీటిపారుదల శాఖ అధికారి ఏఈ నర్సింగరావు...
కాంట్రాక్టర్ వద్ద 20వేలు లంచం తీసుకుంటూ పట్టుకున్న ఏసీబీ అధికారులు.
తప్పనిసరి పరిస్థితులలో ఏసీబీని ఆశ్రయించ శ్రీనివాస్.


ఇరిగేషన్ ఏఈ నర్సింగరావు


బాధితుడు తమ్మడవేనీ శ్రీనివాస్

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** పెద్దపల్లి జిల్లాలో వరుసగా ఏసీబీ అధికారుల దాడులు అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. వరుస దాడులతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక అవినీతి అధికారులు బెంబలెత్తిపోతున్నారు. పెద్దపల్లి జిల్లాలో అంతర్గా%శ్రీ% తహసిల్దార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు మరువకముందే, పెద్దపల్లి జిల్లాకలెక్టర్ కేంద్రానికి కూతవేటు దూరంలో, ఉన్న నీటిపారుదల శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న, మరో అధికారిని సోమవారం రోజు ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు.సోమవారం ప్రజావాణి కావడం, పక్కనే ఉన్న కార్యాలయంలో ఏం జరుగుతుందో తెలియక ఒకింత గందరగోళ వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళ్తే...ఎస్సారెస్పీ నీటిపారుదుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఓంకారం, నర్సింగరావు 55 సంవత్సరాలు, ధర్మారం మండలం దొంగతుర్తికి చెందిన, కాంట్రాక్టర్ తమ్మడవేనీ శ్రీనివాస్ యాదవ్ వద్ద నుండి, ప్రధాన రాజీవ్ రహదారి పక్కనగల సాయి శ్రీ జిరాక్స్ సెంటర్ వద్ద 20,000 రూపాయ ులు లంచం తీసుకుంటూ, ఏసీబీ అధికారులకు చిక్కాడు. కాంట్రాక్టర్ శ్రీనివాస్ వద్దను%శ్రీ%డి, ఏసీబీ అధికారులు ఇచ్చిన రసాయనాలు పూసిన నోట్లను తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తన సిబ్బందితో కలిసిరెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తదుపరి తను పనిచేసే నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసుకు తీసుకువచ్చి విచారించారు. అనంతరం కరీంనగర్ లోని ఎసిబి కోర్టుకు తరలించి, ప్రధాన న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు.

బాధితుడు తమ్ముడవేనీ శ్రీనివాస్ మాట్లాడుతూ..

జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామ పరిధిలో ఒక కాంట్రాక్ట్ పని 91,703 రూపాయల విలువచేసేది పూర్తి చేశానని అన్నారు. చేసిన పనికి ఎంబి రికార్డ్ చేయమని ఏఈని పలుమార్లు అడిగానన్నారు. ఎంబీ చేసిన డబ్బులు సగం ఇస్తేనే బిల్లు పెడతానని అధికారి ఇబ్బందులకు గురి చేశాడన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఈనెల 18న ఏసీబీ అధికారులను ఆశ్రయించానని బాధితులు తెలిపాడు. ఎసిబి అధికారులు ఇచ్చిన డబ్బులను నీటిపారుదల శాఖ ఏఈకి ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారని బాధితుడు తెలిపాడు.

# నేడు ఖనిలో, 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ



**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** :ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మంగళవారం ఉదయం 9:30 నిమిషాలకు, గోదావరిఖని పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన, 75వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తెలిపారు,, సోమవారం నాడు మాజీ శాసనసభ్యులు కాసిపేట లింగయ్య ను తన క్యాంప్ ఆఫీసులో కలిసి, భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా ఆహ్వానించడం జరిగింది,, గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ భవన్ లో జరిగిన సమావేశంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్,, కాంపల్లి సతీష్, మాట్లాడారు, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలితంగానే నేడు దేశంలోని సకలజనులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు, దళిత బహుజన సామాజిక వర్గాలు అనగారిన వర్గాలు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా సాంస్కృతికంగా రాజకీయంగా చైతన్యవంతులై ఎదిగాలన్నదే బాబాసాహెబ్ అంబేద్కర్ అంతిమ లక్ష్యమని తద్వారా రాజ్యాధికార దిశగా నడవాలన్నారు, 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో, నవంబర్ 26వ తేదీ నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ మరణించిన డిసెంబర్ 6 వరకు, భారత రాజ్యాంగం ఆమోద దినోత్సవం,, ఆత్మగౌరవ కార్నర్ సమావేశాలను నిర్వహిస్తున్నామని వారు వెల్లడించారు, 26వ తేదీన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి, రామగుండం శాసనసభ్యులు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డాక్టర్ బంగి అనిల్ కుమార్ ను, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, కాసిపేట లింగయ్య, సోమవారం సత్యనారాయణ, తోపాటు వివిధ రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల దళిత సంఘాల నాయకులను, మేధావులను అన్ని వర్గాల వారిని ఆహ్వానించడం జరిగిందని, సకల జనులందరూ కుల మతాల కవితంగా పాల్గొని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర కార్యదర్శి, మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగుగురాళ్ల కిష్టయ్య, జిల్లా కోకన్వీనర్, గద్దల శశిభూషణ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్, బూడిద మహేందర్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, వైస్ చైర్మన్, శనిగరపు రామస్వామి, బిఎస్ఎన్ఎల్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ప్రధాన కార్యదర్శి, ఏకు శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, నాయకులు ఎస్, శ్రీనివాస్,, తదితరులు పాల్గొన్నారు,

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించిన సిపి




## గ్రామాలలో విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలి

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ పెద్దపల్లి డీసీపీ చేతనతో కలిసి సందర్శించారు. పోలీస్ స్టేషన్ చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. రిసెప్షన్ సందర్శించి రికార్డు లు చెక్ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదు ల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులు కు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. సిబ్బంది తో మాట్లాడివారు చేసే విధులు మరియు ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డ్స్, పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, చేస్తున్న విధులు, పని తీరు అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ఇక్కడ ఉండే ప్రజల గురించి, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని, రాబోయే ఎన్నికల సంబందించి సమస్యత్మక గ్రామాలు, ట్రబుల్ మంగర్స్ వివరాలు ఎస్ఐ గారిని అడిగి తెలుసుకున్నారు. బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు, డిసి లు, సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను, ఇంపార్టెంట్ పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. గ్రామాలలో, ప్రధాన కూడాళ్ళ వద్ద విజబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక వాహన తనిఖీ లు నిర్వహించాలి. గంజాయి మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుంది అదేవిదంగా ప్రజల తో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకుని ప్రతిష్ట మైన ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం జరిగింది అన్నారు. గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, చట్టం వ్యతిరేకమైన కార్యకలా పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ , సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ అశోక్ రెడ్డి ఉన్నారు.

# మందమర్రి పట్టణంలో ఉచిత యోగా శిక్షణ తరగతులు



**అగ్ని ధారా న్యూస్. మందమర్రి. నవంబర్ 25. :** స్థానిక మందమర్రి మున్సిపల్ ఆఫీసులోని,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో మందమర్రి ఎం సి హెచ్ కమిషనర్ వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఆయుష్ సంస్థ ప్రారంభించిన ఉచిత యోగా శిక్షణా తరగతులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆయుష్ సంస్థ నియమించిన యోగ టీచర్లు,ఉదయం 6 నుండి ,7 ఏ ఏం. సాయంత్రం 4పి ఏం నుండి, 5పి ఎమ్ గంటల వరకు, నిర్వహిస్తున్న ఉచిత యోగ శిక్షణ సేవలను అందరు వినియోగించుకోవాలని ,దాంతోపాటు ప్రభుత్వ అందజేస్తున్న ఆయుర్వేద వైద్యశాల సేవలను కూడా వినియోగించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు.ఆయుర్వేద డాక్టర్ నీరజ, వ్యాపార సంఘం అధ్యక్షులు,వడ్లకొండ కనకయ్య మాట్లాడుతూ... స్థానిక ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని,ఆరోగ్యాన్ని నియమాలను పాటిస్తూ,దీర్ఘకాలం మందులు లేకుండా జీవించాలని, (ఆరోగ్యమే మహాభాగ్యం) అని సూచించారు.ఈ కార్యక్రమంలో బర్ల సదానందం, నాకోటి వెంకటేశ్వర్లు, కొంపల్లి రమేష్ కుమాం ్,తుంగపిండి రాజేష్, అబ్బాస్,యోగా శిక్షకులు రామ్మోహన్, శైలజ,రజిత, స్థానిక నివాసులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ ని కలిసిన ఫరీద్



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని హైదరాబాద్ ఎమ్మెల్యే కోటర్స్ లో ఎన్ఎస్ యుఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఫరీద్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# చిరు వ్యాపారులకు నీడలా నిలుస్తున్న గోదావరి అర్బన్ బ్యాంకు సేవలు



**అగ్నిధార న్యూస్ మంథని :**గోదావరి అర్బన్ బ్యాంక్ మంథని శాఖ వారు నిరుపేద వృద్దులకు చిరు వ్యాపారానికి బాసటగా నిలుస్తూ సమాజ సేవలో తమవంతు భాధ్యతగా వారికి ఎండకి వానకి ఉపయోగపడేలా గొడుగు అందించి వారి మానవతా దృక్పథాన్ని చాటుకున్న మంథని గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ కొరవేని రమేష్ , బ్యాంక్ సిబ్బంది కొత్త గణేష్,జంజర్ల శ్రీధర్.ఈ కార్యక్రమంలో రచ్చపల్లి గ్రామ పెద్దలు నర్సింహారావు , సల్పాల మల్లేష్ ,పులగొర్ల సంతోష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిన్నారి జోష్ణ శ్రీ (వెన్నెల) జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల- నగేష్ దంపతుల ముద్దుల కూతురు చిరంజీవి జోష్ణ శ్రీ (వెన్నెల) పుట్టినరోజు వేడుకలను సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జోష్ణ శ్రీ చేత కేకు కట్ చేపించి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా జోష్ణ శ్రీ కి పూల మొక్కలు బహుమతిగా ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బుద్ధ భగవాన్ ల వారి, అమ్మ రమాబాయి, తండ్రి బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల , ఆశీస్సులు నిండుగా ఉండాలని, జోష్ణ శ్రీ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఉన్నత చదువులు చదివి గొప్ప స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు ముడిమడుగుల సురేష్, చీమల సునీత - ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, ఆత్రం హరీష్, చిన్నారి జ్యోత్స్న నానమ్మ తాతయ్య చిన్నక్క, వెంకట నరసయ్య, అమ్మమ్మ శాంతమ్మ, కాంగ్రెస్ మూడవ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీలు



## అనుమానస్పద వ్యక్తులు, వస్తువులు కనబడిన వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలి : ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సోమవారం సాయంత్రం రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలు మేరకు రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రామగుండం రైల్వేస్టేషన్ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ సంధ్య, స్థానిక పోలీసులు, రైల్వే పోలీసులతో కలిసి రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేసి వారి వివరాలను తెలుసుకున్నారు. పార్సిల్ ఆఫీస్, రైల్వేస్టేషన్ ఏరియా తదితర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైల్వేస్టేషన్‌లో ఉన్న అండర్ రైల్వే రూమ్‌లు, డార్మెటరీలు, ప్రైవేట్ రూమ్‌లు, ఆ ప్రదేశంలో ఉన్న హెూటళ్లు ను తనిఖీ చేసి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే పోలీస్ వారితో మాట్లాడి పాత నేరస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానం ఉంటే వెంటనే రైల్వేపోలీసులు, స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలని ఏసీపీ సూచించారు. ఈ కార్యక్రమం గోదావరిఖని వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి ఆర్ పి ఎఫ్ సీఐ సురేష్, ఎస్ఐ లు సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బసంతనగర్ కేశోరాం ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న సమ్మెకు బి ఆర్ ఎస్ మద్దతు

**అగ్నిధారాన్యూస్ గోదావరిఖని :** పాలకుర్తి మండలం బసంత నగర్ కేశోరాం కార్మికులకు బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చందర్ అన్నారు చందర్ మాట్లాడుతూ..కేశోరాం కర్మాగారం పర్మినెంట్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే చేతగాని తనం వల్లే కార్మికులకు న్యాయం జరగడంలేదని,గతంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వం హయంలో తాము ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కార్మికులకు మెరుగైనా బోనోస్ ఇప్పించామని,కాంట్రాక్టు లు తీసుకోవడంలో ఉన్న శ్రద్ధ కార్మికులు హక్కుల సాధన లో అధికార పార్టీ నాయకులకు లేదు. తొందరగా కార్మికులకు 52 వేల బోనోస్ ఫ్యాక్టరీ యాజమాన్య చెల్లించాలని, లేదంటే బిఆర్ఎస్ తరపున కార్మికుల పక్షాన పోరాటాతమని హెచ్చరిస్తున్నాం. ఎమ్మెల్యే అసమర్థత మూలన , పర్మినేంట్ కార్మిక యూనియన్ అధ్యక్షుడు దొంగ నిరహారదీక్ష చేస్తూ కాలయాపన చేస్తున్నాడని,యాజమాన్యం తో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని కార్మికులకు అన్యాయం చేస్తున్నారు అని పలువురుచర్చించుకుంటున్నారుఅని,సమ్మె తీవ్రరూపం దాల్చకముందే స్థానిక ఎమ్మెల్యే వెంటనే కార్మికులకు బోనస్ ఇప్పించాలి జాప్యం జరిగితే జరిగే పరిణామాలకు ఎమ్మెల్యే, మరియు ప్రభుత్వం బాధ్యత వహించాలని హెచ్చరించారు. .

# పేద ప్రజలకు అండగా ఐక్యత సేవలు



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఆమనగల్లు ఎక్సైజ్ శాఖ సీఐ బాధ్యనాథ్ చౌహాన్. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు బాసటగా నిలుస్తూనిస్వార్థంగా సేవలు చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు, నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఇంత అత్యాధునిక టెక్నాలజీ తో కంటి పరీక్షలు నిర్వహించి, కంటి అద్దాలను కూడా అందించడం చాల గొప్ప విషయమని, ఫౌండేషన్ సేవలు ఇంకా గొప్పగా కొనసాగాలని కొనియాడారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఏడవ రోజుకు విజయవంతంగా కొనసాగుతూ, ఇప్పటి వరకు 162 మంది పేషంట్లు కంటి శుక్లాల ఆపరేషన్ సెలెక్ట్ చేయగా, 86 మంది పేషంట్లకు విజయవంతంగా సర్జరీ పూర్తిచేయడం జరిగింది.ఇంకా మిగితా పేషంట్లుకు 27 తారీఖు బుధవారం వరకు విడతలవారిగా ఆపరేషన్లు ప్రక్రియ కొనసాగుతుందని తెలియజేశారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఈ రోజుతో సుమారు 5000 మందికి పైగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించారు. వీరిలో 4300 మంది పేషంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా, దాదాపు 3000 మందికి పైగా పేషంట్లు ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్,మల్లేష్ నాయక్,కొండల్ రెడ్డి,అభినవ్ రెడ్డి,కొండల్ యాదవ్,రమేష్ నాయక్,మల్లయ్య,శేఖర్,యాదయ్య,శ్రీపతి, శ్రీను,మహేష్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

### .మాజీ సర్పంచ్ ని పరామర్శించిన

### ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**అగ్నిదారన్యూస్ (ఎండపల్లి) :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యం గ్రామ మాజీ సర్పంచ్ చెన్న పున్నం తండ్రి వీరయ్య ఇటీవల మృతి చెందగా, విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం రోజున మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్స్ కస్తూరిబా విద్యార్థులు



**అగ్నిధారన్యూస్ మహమ్మదాబాద్:** ుహమ్మదాబాద్ మండలం కస్తూరిబా గాంధీ స్కూల్ నుండి జడ్చర్ల మండలంలో 20వ నేషనల్ కరాటే చాంపియన్ షిప్ 2024బి25 మెదటి బహుమతి తో పాటు బంగారు పతకం సాధించిన విద్యార్థులు వి. వెన్నెల , వై. అపర్ణ,,కే.శ్రీలత,కే.గంగోత్రి, కే.సోను,రెండవ బహుమతితో పాటు వెండి బహుమతి సాధించిన విద్యార్థులు వి.నందిని,ఎస్.స్రవంతి,వి.లాలిత,ముడవ బహుమతి తో పాటు సాధించిన విద్యార్థులు కే.లక్ష్మీ ,కే.అనిత, పి. కీర్తన నాలుగువ బహుమతి తో పాటు సాధించిన విద్యార్థులు పి.సాహితి,వై. వైష్ణవి,జే.సావిత్రి,ఈ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, లక్ష్మి బాయి,టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ ఈ రాములు మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా ,మాజీ కో ఆప్షన్ రహీం, మాజీ ఎంపిటిసి అక్బర్ , రిటైర్ పిఈటి ముంతాజ్ , సుమన్ జి మరియు పాఠశాల ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం...



**అగ్నిధార న్యూస్ కమన్పుర్ :** స్థానిక కమాన్పూర్ గ్రామపంచాయతికి చెందిన కముజుల శ్రీనివాస్ ఇల్లు ప్రమాదవషాత్తు కాలిపోగా విషయం తెల్సిన సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య ఆదేశాల 26కిలోల బియ్యం తో పాటు నెలకు సరిపడా కిరాణా సామాన్లు మరియు కూరగాయలు ఈరోజు ఇంటికి వెళ్లి అందజేశారు. తమ ఫౌండేషన్ ద్వారా ప్రతీ భాధితుడికి సాయం అందించాలనే లక్ష్యం తోనే మా సంస్థ పనిచేస్తుందని వెంకటస్వామి తెలిపారు, పరిస్థితి గురించి తెల్సుకుని అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో చిప్పకుర్తి అరవింద్, జంగపెల్లి లక్ష్మణ్, కన్నూరి నగేష్, గెల్లు లింగయ్య, మేడగోని శ్రీను, చంద్రమౌళి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన





### : ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐజి ఆదేశాల మేరకు ముత్తారం ఎస్ఐ నరేష్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ ధైరపూర్ లో విద్యార్థులకు గంజాయి, మత్తుపదార్థాల వినియోగం వలన కలుగు నష్టాలపై, సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో సెల్ ఫోన్ వినియోగం పెరిగిపోయిందని అన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని, ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్ట్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి అదేవిదంగా కొత్తగా పెళ్లి కార్డ్స్ ఏపీకే ఫైల్స్, డిజిటల్ అరెస్ట్ అని సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో మహిళలు పిల్లలను టార్గెట్ చేసుకొని సైబర్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదని, సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు మీకు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్ , సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలింది, కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమచేయాలని ఫోన్ కాల్ వచ్చినా, ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల కి గాని టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందాలని ఏసీపీ తెలిపారు.

కొంతమంది తాత్కాలిక ఆనందం కోసం చేడు అలవాటు లకు బానిసలుగా మారి భవిష్యత్తు నాశనం చేసుకోవడం జరుగుతుంది. విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో జీవించాలి అని తల్లితండ్రుల ఆశలు నెరవేర్చలని, వారికీ, అధ్యాపకులకు, స్కూల్ కు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, సైబర్ క్రైమ్, మత్తు పదార్థాలు డ్రగ్స్ వంటి తదితర అంశాల పై యువత, విద్యార్థునులకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు.హాస్టల్ లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనం చెక్ చేయడం, భోజనం నాణ్యమైనది పెట్టాలని సిబ్బంది కి సూచించారు. హాస్టల్ పరిసరాలను, రూమ్స్ తనిఖీ చేయడం జరిగింది. అంతే కాకుండా పాఠశాల ఆవరణను పరిశీలించి, పిచ్చి మొక్కలు విపరీతంగా ఉండటంతో వెంటనే బ్లేడ్ ట్రాక్టర్ ను తెప్పించి హాస్టల్ పరిసరాలను శుభ్రం చేయించినారు . ఈ కార్యక్రమంలో మంథని సీఐ రాజు, ముత్తరం ఎస్ఐ నరేష్, కళాశాల అధ్యాపక సిబ్బంది, ముత్తారం పోలీస్ స్టేషన్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో స్టాండర్డ్ జడ్జింగ్ క్యాంప్





**అగ్ని ధార న్యూస్. మందమర్రి .నవంబర్ 25. :** మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన "స్టాండర్డ్ జడ్జింగ్ క్యాంప్ స్కౌట్స్ అండ్ గైడ్స్" కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మరియు పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ ముఖ్యఅతిదులు గా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలలో క్రమశిక్షణను, దేశంపట్ల భక్తిశ్రద్ధల తో పాటు స్కౌటింగ్ స్కిల్స్, టీం వర్క్, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం లాంటివి, నేర్చుకోవడానికి ఇది ఎంతగానో.. ఉపయోగపడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమం మూడు రోజుల పాటు, (తేదిబీ 25.11.2024 నుండి, 27.11.2024 వ తేదీ వరకు).నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని శ్రీరాంపూర్ మందమర్రి గోలేటి నుండి,మొత్తం 65 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి హై స్కూల్ హెడ్మాస్టర్ పురుషోత్తం, మాస్టర్స్ భాస్కర్, శక్తి కుమార్ పొద్దర్, కృష్ణ కుమార్, శ్రీనివాస్, శ్రావణ్, కల్పలత, కరిష్మా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వంలో రైతులు దివాలా

### రైతు కూలీల సంక్షేమంపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

### స్వామినాథన్ సిఫారసులు అమలు చేస్తేనే రైతులకు న్యాయం.

### -పి.సురేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ :** బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో దేశ రైతాంగం దివాలా తీసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.సురేష్ ధ్వజమెత్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు పక్షపాత విధానాలను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. అల్వాల్ రెడ్డి నేతృత్వంలో గత ఐదు రోజులగా జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న రైతు రక్షణ యాత్ర మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చేరుకొని బస్టాండ్ కూడలిలో సభ జరిగింది. ముందుగా కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, రైతు చైతన్య గీతాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-రైతు ఓట్ల లబ్ది కోసం పాలకులు ఎన్నికల ముందు పొగడ్తలతో రైతు సంక్షేమ హామీలతో ఉదరగొట్టి గద్దెనెక్కిన తర్వాత రైతుల సంక్షేమానికి ఉరితాళ్ళ పేనే మోసపూరిత పాలసీలు అమలు చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన నూతన రైతు చట్టాలు రైతుల అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని దేశవ్యాప్తంగా రైతులు గగ్గోలు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు జరుగుతేనే రైతులకు కొంతనైన న్యాయం జరుగుతుందని అన్నారు. రైతు కూలీల సంక్షేమంపై ప్రభుత్వం తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని అన్నారు. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన లేకుండా రైతు రుణమాఫీ, పెట్టుబడి రుణం విడుదల చేయాలని, వలసలకు నిరక్షరాస్యతకు పేదరికానికి నిలయమైన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులను, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అసైన్మెంట్ చట్టం, ఆర్ ఓ ఆర్ చట్టం, సీలింగ్ యాక్ట్ లను పకడ్బందీ అమలు చేయాలని, ప్రభుత్వం మిగులు భూములను పేదలకు పంచాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రకృతి వైపరీత్యాలలో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.అల్వాల్ రెడ్డి, సంతోష్, గోపాల్ ,తుపాకుల వెంకటేష్, నరసింహా, భీమయ్య, రాములు, హనుమయ్య, కృష్ణయ్య, యాదయ్య, రాజు, సవరన్న పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి



### లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి

**అగ్నిధారన్యూస్ కమాన్ పూర్ :** ఆపదలో ఆదుకోవడం మన అందరి విధి అని కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గుర్రాల అర్జున్ మిత్రులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చికిత్స నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్రాల అర్జున్ కు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని రామకృష్ణారెడ్డి కోరారు. అర్జున్ మిత్రులు సైతం వీలైనంత అన్ని చందాలు వాసులు చేసి అతనికి చికిత్స చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లయన్ మత్స్యగిరి రాము లయన్ జబ్బార్ ఖాన్ లయన్ చొప్పరి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అపన్న హస్తం

## 16,35,000 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా ::** ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ అపన్న హస్తం అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి వనపర్తి నియోజకవర్గం లోని ఏడు మండలాలకు సంబంధించి 53 మంది లబ్దిదారులకు పదహారు లక్షల ముప్పై ఐదు వేల రూపాయలు విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మత్స్య కారుల సంఘం జిల్లా అధ్యక్షులు యాదయ్య, చిర్ల జనార్ధన్ జిల్లా దివ్యాంగుల సేల్ అధ్యక్షులు గంజాయి రమేష్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు సమ్మద్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి. బాబా, పెద్ద మందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, గోపాల్ పేట మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, వనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు నారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షుడు యల్లయ్య, సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వరరెడ్డి ,జి .నాగార్జున, జానపేట నాగరాజు, అబ్దులా, భాస్కర్ షేక్ ఇర్ఫాన్, వెంకటేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటు, ప్రైవేట్ పాఠశాలల పనితీరుపై ఎంఈఓ కు ఫిర్యాదు



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** రామగుండం కార్పొరేషన్ లో కార్పొరేట్ స్కూల్స్ మరియు ప్రైవేటు స్కూల్లలో వ్యవహరిస్తున్న తీరుపై ఈరోజు మండల విద్యాధికారికి నేషనల్ హ్యూమన్ రైట్స్%డ%జస్టిస్ మూమెంట్ ఫిర్యాదు చేశారు. ప్రవేటు పాఠశాలలో వారి ఇష్టం వచ్చినట్లుగా ఫీజులు వసూలు చేస్తున్నారని. పాఠశాల ప్రాంగణంలో క్రీడా మైదానం కూడా లేకుండా మరియు పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచకుండా, ఐఐటీ పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ దానికి సంబంధించిన ఉపాధ్యాయులు లేకున్నా పాఠశాలలు నడిపిస్తూ పిల్లల భవిష్యత్తు ఇబ్బందిగా మారుస్తున్నారన్నారు. సెలవు దినం కూడా వారి పాఠశాల ర్యాంకుల కోసం విద్యార్థినీ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు,ఎలాంటి ప్రభుత్వానిబంధనలు పాటించకుండా ప్రవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నారన్నారు దీనిపై వెంటనే చర్య తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్%డ% జస్టిస్ మూమెంట్ "రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్,కోరారు ఉపాధ్యక్షులు కర్రావుల రామరాజు, కమిటీ సభ్యులు ఉన్నారని తెలిపారు...

# ఒప్పంద ఉద్యోగుల వేతన ఖాతాలు తెరవడానికి సహకరించండి.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టర్ల ఉద్యోగులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించేందుకు సింగరేణి సంస్థ యాజమాన్యం, హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంకు మధ్య కుదిరిన ఒప్పందం మేరకు కాంట్రాక్టర్లు తమ వద్ద పని చేస్తున్న ఉద్యోగులచే హెచ్.డి.ఎఫ్.సి.వేతన ఖాతాలు తెరిపించి ఉద్యోగుల నెలసరి వేతనాలు ఆ ఖాతాలలో జమ చేయడంలో కాంట్రాక్టర్లకు,ఒప్పంద ఉద్యోగులకు సహకారం అందించాలని హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంకు మేనేజర్లను రామగుండం అర్జీ త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కోరారు. వేతన ఖాతాలు తెరిపించడానికి ప్రత్యేకంగా పర్సనల్ విభాగం అధికారి గుర్రం శ్రీహరి ని నోడల్ ఆఫీసర్ గా నియమించామని, కాంట్రాక్టర్లు ఖాతాలు తెరవడంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వారిని సంప్రదించాలని సూచించారు.స్థానిక జి.యం.కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ గనులు, విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత విభాగాధిపతులతో నిర్వహించిన సమావేశానికి హాజరైన హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంకు గోదావరిఖని,మంథని బ్రాంచ్ మేనేజర్లు విద్యాసాగర్,శ్రీకాంత్ లు

వివిధ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల కాంట్రాక్టర్లు మాట్లాడుతూ వారి కరెంటు అకౌంట్లు తెరవడానికి బ్యాంకులో సంప్రదించినప్పుడు సంబంధిత బ్యాంకు సిబ్బంది సహకరించట్లేదని వాపోయారు. అదేవిధంగా జీతాలు ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి కనీసంగా మూడు రోజులు తీసుకుంటున్నారని అన్నారు. తదుపరి బ్యాంకు మేనేజర్లు వారి దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, మున్ముందు ఏవైనా సమస్యలు ఎదురైతే వారిని సంప్రదిస్తే తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతామని తెలిపారు. అంతే కాకుండా సంబంధిత అధికారులు గాని కాంట్రాక్టర్లు గానీ ముందుగా తెలియజేస్తే వారి వద్దకే బ్యాంకు సిబ్బందిని పంపించి ఖాతాలు తెరిపించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సంబంధిత అధికారులు మాట్లాడుతూ కాంట్రాక్టర్లు వారి కరెంటు అకౌంట్లు, ఉద్యోగుల వేతన ఖాతాలు సులభతర పద్ధతిలో తెరిపించేలా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు సిబ్బంది సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్వోటుజియం జి.రఘుపతి, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేశ్, విభాగాధిపతులు రాజేంద్రకుమార్, సుదర్శనం,కళ్యాణ్ అధికారులు గుర్రం శ్రీహరి, మురళి, సాయి కృష్ణ, బ్యాంకు ప్రతినిధి ప్రభాకరన్, వివిధ విభాగాల కాంట్రాక్టర్లు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు స్థల పరిశీలన నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ.





## పకడ్బందీగా స్థలం ఎంపిక జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్– 25:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో జరుగునున్న విజయోత్సవ సభకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులు ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాలైన పెద్ద కల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని, పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రజా విజయోత్సవం వేడుకలను డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణం లో జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరుపుతుందని అన్నారు. నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఉన్నతాధికారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పెద్ద కల్వలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం తరలింపు వెంటనే జరిగేలా చూడాలని, నాణ్యమైన ధాన్యాన్ని త్వరగా కాంటా వేసి కొనుగోలు చేయాలని, ధాన్యం డబ్బులు రైతులకు సకాలంలో చెల్లించేలా వివరాలను ఓపిఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# పట్టుదలగా చదివి న్యాయ శాస్త్రం పట్టా పొంది...



**.అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి జిల్లా )** జహీరాబాద్ డివిజన్ జరా సంగం మండల పరిధిలోని కప్పాడ్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించిన గొల్ల సంగమేశ్వర్, కూలీ పనులు చేసే తల్లిదండ్రుల శ్రమ గుర్తించి,ఏదన్నా సాధించాలి, అని పట్టుదలగా చదువుతుండగా ఆ గ్రామ పెద్ద ఆ ప్లాట్ పై కన్నేసి తనకు ఉన్న అమాయకులు అయిన తన తల్లిదండ్రులను చూసి తమ ప్లాటు ఆ నాయకుడు, తన న్యాయవాద వృత్తిని అడ్డు పెట్టుకొని కబ్జ చేశాడు.ఇది చూసి కూడా ఎదిరించే శక్తి లేక కేసులకు భయపడి,చదువుకునే తను ఇందులో దూరితే జీవితం నాశనం అవుతుంది అని భావించి, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు, కానీ ఇలాంటి చీడ పురుగులు గ్రామాల్లో అనవసర అలజడులు సృష్టించి ,నిరుపేదలకు అమాయకులకు చూసి గ్రామంలో పిచ్చి కుక్కల వలె రెచ్చి పోయి, కబ్జాలకు పాల్పడటం చూసి అలాంటి వారికి,తప్పకుండా ఎదిరించాలంటే న్యాయవాద వృత్తిని చదువుకోవాలి అని, వెంటనే న్యాయ విద్య చదివి పట్ట భద్రుడు అయ్యారు. ఇలా చదివిన చదువు తన ఒక్కరితో ఆగిపోవద్దు అని ఆ గ్రామంలో ఇంకో ఐదు గురికి కూడా లా కాలేజి లో ప్రవేశింప చేసి చిన్న గ్రామం ఆయన కప్పాడ్ గ్రామంలో ఒక్క సరే ఆరు గురికీ లా కాలేజి లో ప్రవేశింప జేసిన గొల్ల సంగమేశ్వర్ ను గ్రామ ప్రజలు తోటి యువకులు అభినందించి స్వీట్లు పంచుకున్నారు..

# నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత



## చారి ట్రబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** లకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామనికి చెందిన టేకురి సాయిలు తండ్రి పేరు ఆగయ్య నిరుపేద కుటుంబనికి చెందిన వారు కావడంతో తను నిర్మించుకున్న ఇల్లు ఆర్ధిక పరిస్థితుల వలన అసంపూర్తిగా నిలిచిపోవడంతో, స్థానిక బి ఆర్ ఎస్ నాయకులను సంప్రదించగా వారు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ , ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన టేకురి సాయిలు కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఓరుగంటి వెంకట రెడ్డి, మాజీ మండల్ కో ఆప్షన్ మెంబర్ ఇమ్రాన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ , ఎలమందరెడ్డి, చిట్టిల యాదయ్య, గ్రామ అధ్యక్షుడు యాదయ్య, మాజీ వార్డ్ సభ్యుడు మహేష్, జంగయ్య, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# తాండ్ర గ్రామంలో జాయింట్ యాక్షన్ కమిటీ



## అధ్యక్షుడు నందు యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామం లో ప్రజలకు ఏలాంటి సమస్యలు వచ్చినా ఆ సమస్యకు పరిష్కారం లభించే వరకు తాండ్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో, సమస్యల కోసం పోరాటం చేస్తుంది అని తాండ్ర గ్రామం లో విపరీతమైన సమస్యలు ఉన్నాయి ఆ సమస్యకు పరిష్కారం కోసం తాండ్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.అని త్వరలో గ్రామం లో ఉన్న సమస్యల కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేస్తాము.అన్నారు.ముఖ్య సలహాదారులుగా ఎట్టి ఆంజనేయులు, చైర్మన్ గా బొట్టె నందు యాదవ్, వైస్ చైర్మన్ గా కొప్పు మల్లేష్, ప్రధాన కార్యదర్శి గా ఈద్దులపల్లి మల్లేష్, కార్యదర్శిగా ఎస్ కె ఉస్మాన్, కార్యవర్గ సభ్యులు గా హరీష్, సందీప్, ప్రసాద్, మహేష్, భాను, ప్రకాష్ , రహీం ,రామస్వామి, పర్వతాలు,శేఖర్ నీ ఎన్నుకున్నారు.హన్మంతు, కూమార్, మల్లేష్,బన్ని పాల్గొన్నారు

# రైతులతో పెట్టుకున్న రేవంత్‌కు బుద్ధి చెప్పాలి



**మహబూబాబాద్ :** లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా మహబూబాబాద్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ ఇతర పార్టీ నేతలు పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ 14 ఏళ్ల కిందట ఇదే మనుకోట ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ఓ కీలకమైన మలుపునకు కారణమైంది. మళ్లీ అదే మనుకోట ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ భూములు గుంజుకుంటా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటున్న కొత్త నియంతకు బుద్ధిచెప్పేందుకు సిద్ధమైంది. అసలు ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లో లగచర్లలో ఏం జరిగిందో ప్రజలు తెలుసుకోవాలి. అక్కడ ఉండే బీసీ, ఎస్సీ, ఎస్టీ రైతులు ఈ ముఖ్యమంత్రి మీద తిరగబడ్డారు. వారి భూములను తీసుకుంటామని చెబుతే మా ఆడ బిడ్డలు 9 నెలల పాటు ధర్నా చేసి నిరసన తెలిపారు. 9 నెలలుగా సొంత నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ ముఖ్యమంత్రి కి సమయం లేదు. కానీ ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లుగా 28 సార్లు ఢిల్లీకి పోయిండు. కనీసం 28 పైసలు కూడా తేలేదు. సొంత నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి పై ప్రజలు తిరగబడుతున్నారు. మొన్న అధికారులు పోతే ప్రజలు నిరసన తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి, ఉరికించి కొట్టేవారు. ఎందుకంటే ఢిల్లీలో రైతులు ఏడాది పాటు ఆందోళన చేసి మోడీ లాంటి వ్యక్తినే నల్ల చట్టాల నుంచి వెనక్కి తగ్గేలా చేశారు. రైతుల పవర్ అంటే ఆ విధంగా ఉంటుంది. అలాంటి పవర్ ఉన్న రైతులతో రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు. సన్నకారు, బక్క చిక్కిన రైతులతో పెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డికి తప్పకుండా బుద్ధి చెప్పే సమయం వస్తుంది. మా గిరిజన రైతుల కోసం కదులుతూ మనుకోటలో ధర్నా చేస్తామంటే...లగచర్లలో జరిగిన సంఘటన కు మనుకోటలో ధర్నా ఎందుకు అని డీజీపీ గారు ప్రశ్నించారు. కొండగల్ రైతుల కోసం ఒక్క మనుకోటలోనే కాదు రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో ఎక్కడక్కడ దళితులు, బీసీలు, గిరిజనులు ఉన్నారో అక్కడ ధర్నా చేస్తాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కుకటి వేళ్లతో పెకిలించే దాకా వదిలిపెట్టమని చెబుతున్నా. ఎవనీ కోసం ఫార్మా విలేజ్. తన అల్లుడి కోసం పేదవాళ్ల భూములను గుంజుకుంటున్నాడు. ఈ ముఖ్యమంత్రి తన సొంత అల్లుడు, అదానీ, అన్నగాడు, తమ్ముని కోసం తప్ప రాష్ట్ర ప్రజల కోసం పని చేస్తలేదని అన్నారు. మరో 10 రోజులైతే రేవంత్ రెడ్డి పాలనకు ఏడాది అవుతుంది. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. 420 హామీలు ఇచ్చారా? ఒక్క హామీనైనా నెరవేర్చారా? ఇక్కడున్న డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు దీనికి సమాధానం చెప్పాలి. కేసీఆర్ ఉన్నప్పుడు రైతుబంధు టైమ్ వస్తుండేనా, రైతు బీమా వచ్చిందా, 24 గంటలు కరెంట్ వస్తుండేనా? రేవంత్ రెడ్డి వచ్చాక రైతుబంధు ఎగ్గొంట్టిండు. ఫించన్ పెంచలేదు. బోనస్ బోగస్ అయ్యింది. ఆడ బిడ్డలకు మహాలక్ష్మి స్కీం వచ్చిందా? మహారాష్ట్రకు పోయి కూడా ఆడబిడ్డలను మోసం చేసే ప్రయత్నం చేస్తే అక్కడి ఆడబిడ్డలు బుద్ధి చెప్పారని అన్నారు. వీడు పచ్చి లంగా, తెలంగాణలో ఆడబిడ్డలను మోసం చేశాడని చైతన్యం ప్రదర్శించి తన్ని తన్ని తరిమేశారు. నేను ఇక్కడి వస్తుంటే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమని అంటున్నారు. నేను డీజీపీ, ఎస్పీ గారిని అడుగుతున్నా రాళ్లతో కొడతామంటే పోలీసులు ఏం చేస్తున్నారు. కేసులు మా మీద మాత్రమే పెడుతారా? కాంగ్రెస్ ఎమ్మెల్యే ల మీద కేసులు ఉండవా? కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు రాళ్లతో కొడతమంటే, పెట్రోల్ పోస్తామంటే భయపడతామా? మేము కేసీఆర్ తయారు చేసిన దళం. భయపడే ప్రసక్తే లేదు. మనుకోట రాళ్ల మహత్యం ఏందో తెలంగాణను అడ్డుకున్న వాళ్లందరికీ తెలుసు. మనుకోటలో 14 ఏళ్ల క్రితమే నిప్పు పుట్టి ఆ తర్వాత తెలంగాణ వచ్చింది. ఇవ్వాళ మీరు పర్మిషన్ ఇవ్వకుంటే హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకున్నామని అన్నారు. వెయ్యి మంది అనుకుంటే 25 వేల మంది వచ్చారు. అంటే ప్రభుత్వం మీద ఎంత కోపం, వ్యతిరేకత ఉందో ఈ మనుకోట మహాధర్నా చూస్తే అర్థమవుతోంది. తప్పు జరిగింది. పొరపాటు జరిగింది. ఏం బాధలేదు. 4 ఏళ్ల పాటు ప్రజలకు ఎక్కడ అన్యాయమైన కొట్లాడదాం. లగచర్లలో 30 మంది రైతులను జైల్లో పెడితే మా బంజారా ఆడబిడ్డలు భయపడలేదు. జ్యోతి అనే గర్భిణీ సోదరి ఢిల్లీ కి వద్దమ్మ అంటే కూడా రేవంత్ రెడ్డి భరతం పడతా అంటూ ఢిల్లీకి వరకు వచ్చింది. అక్కడ ఎన్ హెచ్ఆర్సీ, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళ కమిషన్ సభ్యులకు వాళ్ల బాధలు చెబుతుంటే కమిషన్ సభ్యుల కళ్లలో నీళ్లు వచ్చాయి. కానీ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలకు గిరిజన బిడ్డల కష్టాలు కనిపించటం లేదు. మాత్రం ఏమాత్రం బాధ అనిపించటం లేదు. లగచర్లలో జరిగినట్లే రేపు మన అందరికీ రాష్ట్రంలో ఎక్కడైనా జరగవచ్చు ఒక దగ్గర అన్యాయం జరిగితే రాష్ట్రమంతా కదం తొక్కాలి. తెలంగాణలో ఏ గిరిజన బిడ్డ కు అన్యాయైన రాష్ట్రమంతా గిరిజన బిడ్డలు కదం తొక్కాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వారంటీ, గ్యారంటీ అయిపోయింది

మోదీని విమర్శించే హక్కు ఎమ్మెల్సీకి లేదు..

కాంగ్రెస్ ఓడితే ఎన్నికలు ప్రజాస్వామ్యయుతం కాదా ?

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్...



**జగిత్యాల :** ఉత్తర భారతదేశంలో రాహుల్ గాంధీ దక్షిణ భారతదేశంలో ప్రియాంక గాంధీ ప్రచారం చేస్తే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర పేరుతో రాహుల్ గాంధీ చేసిన యాత్రతో ఎలాంటి ఫలితం వచ్చిందో తెలుసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ఎద్దేవా చేశారు. సోమవారం ఈ సందర్భంగా పెగడపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమితో మోడీ దేశంలో మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారన్న జీవన్ రెడ్డి కాంగ్రెస్ హాయంలో ఎన్ని మత ఘర్షణలు జరిగాయో ఎన్డీఏ హాయంలో ఎన్ని మత ఘర్షణలు జరిగాయో చర్చకు సిద్ధమా అని మర్రిపెల్లి సత్యమ్ సవాల్ విసిరారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపు ప్రజాస్వామ్యయుతంగా జరుగలేదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎన్నికల సంఘాన్ని అవమాన పరిచారని కర్ణాటక,తెలంగాణాలో కాంగ్రెస్ గెలిస్తే మరి ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగినట్టా అని తాము చేస్తే సంసారం ఇతరులు చేస్తే వ్యభిచారమా అని సత్యం ప్రశ్నించారు. అంబానీ, అదానీల పెట్టుబడులతో మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని వారి పెట్టుబడులతోనే మహారాష్ట్ర ఎన్నికల్లో గెలిచారన్న జీవన్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఉన్నాయని అన్నారు . తెలంగాణలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే దావోస్ లో అంబానీ, అదానీలను కలిశారని అప్పుడు వారి పెట్టుబడులతో గెలిస్తేనే దావోస్ వెళ్లి కలిసి కృతజ్ఞతలు చెప్పారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అయిదు గ్యారంటీల పేరుతో తెలంగాణాలో ఆరు గ్యారంటీల మోసం చేసిందని మహారాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏడు గ్యారంటీల పేరుతో ముందుకెళ్తే ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇస్తే ప్రజలు విశ్వశించరు అన్న వ్యాఖ్యలు జీవన్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. వందేళ్లు పైబడిన కాంగ్రెస్ పార్టీకి గ్యారంటీ, వారంటీ అయిపోయిందని రాహుల్ గాంధీకి రాజకీయ పరిపక్వత లేదని భావించిన మహారాష్ట్ర ప్రజలు దేశ హితం కోసం ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారని తెలిపారు...ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పల్లె మోహన్ రెడ్డి, పెంట నరేందర్, వరద రాము, మంద భీమయ్య, కాశెట్టి రాజు, మూడపెల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు...

# చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన మహారాష్ట్ర ఓటర్లు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేష్ రెడ్డి**



**పెద్దపల్లి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ ఉచితాలు, అబద్దాల ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి ఖచ్చితమైన గుణపాఠం చెప్పారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి-ఎన్డిఏ విజయదుందుభి మోగించిన సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడారు. ఆర్నెళ్ళ క్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్-యుపిఏ మిత్రపక్షాల పట్ల దేశ ప్రజలు కొంత సానుభూతుని చూపారని, కానీ, అతికొద్ది సమయంలోనే కాంగ్రెస్ పార్టీ కుటిలనీతిని అర్థం చేసుకున్న ప్రజలు ఆ పార్టీని బొందపెట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన నావగా అభివర్ణించిన సురేష్ రెడ్డి ఆ పార్టీని నమ్ముకున్న మిత్రపక్షాలను సైతం ముంచుతున్నదని ఎద్దేవ చేశారు. కాంగ్రెసును నమ్ముకున్న పాపానికి రాజకీయ కురువృద్ధుడు ఎన్సిపి నేత శరద్ పవార్, ఉద్ధవ్ శివసేన పార్టీ నిండా మునిగిందని తెలిపారు. కాంగ్రెసును నమ్ముకున్న ఏ పార్టీ మనుగడ సాధించిన ధాఖలాలు లేవన్నారు.
రానున్న రోజులన్నీ భారతీయ జనతా పార్టీవేనని స్పష్టం చేసిన సురేష్ రెడ్డి, తెలంగాణాలో అధికారంలో రావడం కోసం వ్యూహాత్మకంగా అడుగులువేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ అధిగమిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీ పట్ల ప్రజల్లో సంపూర్ణమైన నమ్మకం ఏర్పడిందని, దానిని బాసటగా చేసుకొని తెలంగాణాలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**అభివృద్ధిని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం..**

తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు, రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాల నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇచ్చిన హామీలను మరిచి, నిలదీసిన ప్రజలను బెదిరింపులకు గురిచేయడం, దాడులకు పాల్పడటం చేస్తున్నారని తెలిపారు. పెద్దపల్లిలో సైతం ప్రజాప్రతినిధులు అదే పంథాను కొనసాగించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు నిస్వార్థ సేవలను అందిస్తామని సురేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు వేల్పుల రాజన్న పటేల్,దేవిడి రజినీకర్ రెడ్డి తదితర్లులు పాల్గొన్నారు.

## హక్కుల సాధన కోసమే సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె.

పర్మనెంట్ కార్మికుల సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి.

**కమాన్ పూర్ :** సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల హక్కుల సాధన కోసమే సమ్మె చేయడం జరుగుతుందని బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మిక సంఘం అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. కెసోరాం సిమెంట్ కర్మాగారంలో సోమవారం కార్మికులు సమ్మె ప్రారంభించారు. కార్మిక నాయకులు పర్మనెంట్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్ మెరుగైన బోనస్ ఇవ్వాలని గత నెల రోజులుగా పలు దఫాలుగా చర్చలు జరిపి ,పది రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటిన తరుణం లో కంపెనీ యాజమాన్యం దిగివచ్చి హామీలు ఇస్తూ , మాట తప్పుతూ కార్మికులకు న్యాయం చేయడం లేదు ..మెరుగైన బోనస్ చెల్లించడం లేదు.కార్మికుల హక్కుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ,నాయకత్వ పోరాటాలకు సైతం పూర్తి స్థాయిలో స్పందించని తరుణం లో ఈరోజు ఉదయం 6 గంటలకు కార్మికులందరూ విధులకు గైర్హాజరయ్యారు నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి ప్యానెల్ ఆధ్వర్యంలో సమ్మెకు దిగారు . 52000 బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ తో సమ్మె కొనసాగుతోంది . ఇట్టి కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్ యాదవ్,క్లబ్ సెక్రటరీ పోతుల ప్రసాద్ ,బాడీ మెంబర్లు ,పర్మనెంట్ కార్మిక సోదరులు, కన్నాల రాణపూర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 99 శాతం కుటుంబ సర్వే పూర్తి



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, నవంబర్ -25:** పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి 99 శాతం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తయిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం సర్వే ఎన్యుమరేటర్ లు పెద్దపల్లి కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కుటుంబ సర్వే నిర్వహించారు. సర్వే సిబ్బందికి కలెక్టర్ పూర్తిగా సహకరిస్తూ వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 24 నాటికి మొత్తం 2 లక్షల 46 వేల 167 ఇండ్ల సర్వే పూర్తయిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 64 వేల 857 ఇండ్లు (100 శాతం), పట్టణ ప్రాంతాలలో 81, 310(97.37 శాతం) సర్వే పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పెండింగ్ సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారం పకడ్బందీగా భద్రపర్చాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరగా పరిష్కరించాలి



## ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.

**అగ్నిధార న్యూస్,పెద్దపల్లి, నవంబర్- 25:** ప్రజావాణి అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, డి.వేణు లతో కలిసి పాల్గొని ప్రజల దరఖాస్తులను స్వీకరించి , సంబంధిత అధికారులకు కేటాయిస్తూ ప్రజల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ శాఖకు సంబంధించిన 6 దరఖాస్తులు , ఇతర శాఖలకు సంబంధించి 19 దరఖాస్తులు మొత్తం 25 దరఖాస్తు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాంచంద్రారెడ్డి కి నివాళులర్పించిన హరీష్ రావు

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రం లో దొమ్మాట మాజీ ఎమ్మెల్యే రాంచంద్రారెడ్డి మృత దేహానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. - ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ రాంచంద్రా రెడ్డి తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ కి ఎంతో ఆత్మీయులు. నిత్యం ప్రజా సేవా, అభివృద్ధి పైనే తపన పడ్డారు. రాంచంద్రారెడ్డి కోరిక మేరకు కెసిఆర్ గారు గత ప్రభుత్వం లో 10కోట్లు గ్రామ అభివృద్ధి కి నిధులు మంజూరు చేశారు. కెసిఆర్ రాంచంద్రారెడ్డి ఆసుపత్రి వైద్య ఖర్చు లకు గత ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయన్ని అందించారు, అదేవిదంగా ఇంటి స్థలాన్ని కూడా మంజూరు చేసి గౌరవించుకున్నాం.టీడీపీ పార్టీ లో ఎమ్మెల్యే గా ఉన్నారని, ప్రజా సేవకు పాటుపడ్డారన్నారు. వారి మృతి బాధాకరం దురదృష్టకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు.

## మలక్‌పేట లో లా విద్యార్థిని అనుమానస్పద మృతి

మలక్ పేట పోలీసు స్టేషన్ ముందు గిరిజన సంఘాల ఆందోళన

**హైదరాబాద్ :** మలక్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో మూసారం బాగ్ ఆఫీస్ లో పనిచేస్తున్న గిరిజన యువతి, లా విద్యార్థిని ఇస్లావత్ శ్రావ్య(20) అనుమాన స్పద స్థితిలో ఆఫీస్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. హత్య చేసి ఆత్మహత్య గా చిత్రీకరించారంటూ పీఎస్ ముందు గిరిజన సంఘాల నేతలు,కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు.

## అయ్యప్ప స్వాములపై ఆలయ చైర్మన్ హల్ చల్

**ఉప్పల్ :** ఉప్పల్ పిఎస్ పరిధి రామంతాపూర్ లోని సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఉంటున్న అయ్యప్ప స్వాములపై, ఆదివారం రాత్రి మద్యం సేవించి ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి హల్చల్ చేసాడు. అయ్యప్ప స్వామిదీక్షలో వున్నా స్వాములపై దుర్భాషాలాడుతూ నేను చైర్మెన్ ని, నేను చెప్పినట్లు నడవాలని స్వాములను బెదిరించాడు. స్వాములందరు కలసి చైర్మన్ నరసింహారెడ్డి పై ఉప్పల్ పోలీసులకు పిర్యాదు చేసారు. ...

## తాడికల్ లో వడ్ల కొనుగోలు

## కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం కేశవపట్నం మండలం తాడికల్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు లేవని వడ్లు కొనుగోలు చేసిన 24 గంటల లోపే ధాన్యం డబ్బులు పడుతున్నాయని మంత్రి కి రైతులు

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com